
ఉగాది శుభాకాంక్షలు
పాఠకులకు,
మిత్రులు,
శ్రేయోభిలాషులకు,
శోభకృత్ నామ
సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్



విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
గాజువాక, పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013765256



RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 148 విశాఖపట్నం, 22 మార్చి 2023 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00


## జి - 20 సదస్సు ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకుంటున్న నగర మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జి-20 సదస్సు ఏర్పాట్ల వివరాలను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. మంగళవారం ఆమె జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆమె చాంబర్లో ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్, అదనపు కమిషనర్లు వర్మ, డాక్టర్ బి సన్యాసిరావుల డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ దామోదర్ నుండి జి - 20 పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జి 20 సదస్సుకు దేశ విదేశాల నుండి సుమారు 200 మంది అతిథులు వస్తున్నందున వారికి ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రతిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఇప్పటికే సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందని అవి దాదాపు పూర్తయ్యాయని, మిగిలిన పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు.

అతిథులు ప్రయాణించే మార్గాలలో విద్యుత్ అలంకరణ, గ్రీనరీ, ఆకర్షణీయమైన పెయింటింగ్ తో తీర్చిదిద్దాలని, పారిశుద్ధ్యం, ప్రాంతాలను తెలిపే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వినియోగిలేని కేబుల్ వైర్లను, ఎలక్ట్రికల్ పోల్స్ ను తొలగించి, మిగిలిన కేబుల్ వైర్లు వేలాడకుండా క్రమబద్ధీకరించాలని, భవన నిర్మాణ వ్యర్థాలు రోడ్డు మార్జన్లో వేయకుండా నిఘా ఉంచాలన్నారు. విశాఖ తీర ప్రాంతం మరింత ఆకర్షణంగా ఉండే విధంగా చూడాలన్నారు. అతిథులు జీవీఎంసీ కి సంబంధించిన ప్రాజెక్టులను తిలకించేందుకు చర్యలు చేపట్టి నగర కీర్తిని పెంచాలని అధికారులను ఆదేశించారు.

## ఏపీకి ప్రత్యేక హెూదా ముగిసింది



**ఢిల్లీ:** ఏపీకి ప్రత్యేక హెూదా లేనట్లేనని.. ముగిసిన అధ్యాయమని.. పార్లమెంటు సాక్షిగా కేంద్రం మరోమారు స్పష్టం చేసింది. మంగళవారం లోక్ సభలో వైసీపి ఎంపీ లు లావు, బాల శౌరీలు అడిగిన ప్రశ్నకు కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి (మిగతా 2లో)


# ఉగాది ముహూర్తం

## ఓం శ్రీ మహా గణాది పతయే నమః



కొత్తఅమావాస్య :తేదీ 21.3.2023 ది మంగళవారం -శ్రీ శుభకృతనామ సంవత్సరం పాల్గుణ బహుళ అమావాస్య బికొత్త అమావాస్య.

ఉగాది తేదీ 22.3.2023 బుధవారం అనగా స్వస్తి శ్రీ చాంద్రమానేన శ్రీ శోభకృత్ నామ సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి - తెలుగు సంవత్సరాది -ఉగాది

ఉదయం 5గంటల నుండి 11గంటల లోపల నూతన వస్త్రధారణ, నింభ కుసుమ భక్షణ (ఉగాది పచ్చడి తీసుకొనుట ) పసుపు, బెల్లం, చింతపండు, బంగారం, వెండి మొదలయినా శుభకరమైన వస్తు సామాగ్రి కొనుటకు శుభం.

22:03:2023 బుధవారం ఉదయం 8:34 నిముషాలు (లేదా) ఉదయం 10.02నిముషాలు నూతన ద్రస్తములు (నూతన అకౌంట్ బుక్స్ )నూతన వ్యాపారం చేయుట శుభం. సాయంత్రం 3 గంటల నుండి 6గంటల లోపు తూర్పు దిశా గా ప్రయాణం కీ శుభం.

**వేపా ధర్మ ఫణి (పురోహితులు).**

**సెల్ : 9502182995**


## ఉగాది నుంచి అందరికీ శుభాలే జరగాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శుభకృత్ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని జీవిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు కోరారు.

ప్రజాపిత బ్రహ్మకుమారీస్, వైజాగ్ జర్నలిస్ట్ ఫోరమ్ సంయుక్త ఆధ్వర్యంలో ఉగాది శోభకృత నామ సంవత్సర ఉత్సవాలను మంగళవారం డాబాగార్డెన్స్, వి.జె.ఎఫ్.ప్రెస్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉగాది పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని కోరారు.

ఇటువంటి మంచి కార్యక్రమంలో పాల్గొనడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే అందరికి కూడా మంచి జరగాలి అన్నారు. బ్రహ్మకుమారి రామేశ్వరి మాట్లాడుతూ ఉగాది అనేది ప్రత్యేక సమయం, సంధర్భం బట్టి నిర్వహించుకుంటామని చెప్పారు. కర్ణాటక, మహారాష్ట్ర లో కూడా మన తెలుగు వాళ్ళతో కలిసి ఒకే సారి నిర్వహిస్తారని అన్నారు. సమాజ పరివర్తనకు ఇటువంటి పండగలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.

ఈ ఉగాది నుంచి అందరికి మంచే జరుగుతుందని చెప్పారు. (మిగతా 2లో)

## సంపూర్ణ ఆరోగ్యానికి యోగ అవసరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** యోగ సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఎంజివిఎం పార్కులో జి-20 సదస్సు సందర్భంగా భారతీయ యోగా విద్యనూ దేశ విదేశీయులకు పరిచయం కొరకు సాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లడుతూ జి-20 సదస్సు ప్రతి 20 సంవత్సరాలకు ఒక సారి జరుగుతుందని, అది మన విశాఖ నగరంలో జరగడం మనకు గర్వకారణమన్నారు. అతిధులకు భారతీయ సాంస్కృతిలో భాగంగా యోగా సాధనతో స్వాగతం పలకడానికి ఈ యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇది నగరంలో ఎంజివిఎం పార్కు, సెంట్రల్ పార్కు, సాగర్ నగర్లో నిర్వహించామన్నారు. నిత్యం యోగా సాధనతో యవ్వనంగా వుండటంతో పాటూ అన్ని ఆరోగ్య సమస్యలు కుదుటపడతాయని, ప్రతి భంగిమ లోనూ ప్రతి అవయం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. ప్రాచీన సంస్కృతిని భారత దేశ ప్రజలు ఎప్పుడూ విశ్వసించరని వెలకట్టలేని ఈ సంస్కృతి, సంప్రదాయాలను పాటించడం ద్వారా ఆరోగ్యం, ఏకాగ్రత, చురుకు దనం, (మిగతా 2లో)



పవిత్ర భవ | యోగీ భవ | రాజయోగీ భవ

# శోభకృతు నామ సంవత్సరాది మరియు శ్రీరామనవమి ఉగాది శుభాకాంక్షలు





## ప్రియమైన ఆత్మ బంధువులారా 5వేల సంవత్సరాలకు ఒకసారి కాలచక్రం ఎలా ఉన్నదో అలా పునరావృతమవుతుంది




కాలము యొక్క గొప్పదనాన్ని తెలుసుకునేందుకే ఉగాది లేక యుగాది పండుగను జరుపుకుంటాము. కాల ధర్మమనేది ఈ భూమిపై ఉండే అందరికీ ఒకేలాగా వర్తిస్తుంది. పగలు రాత్రి సమయం వేరు కావచ్చును ఏమో గాని కాలప్రమాణం అందరికీ ఒక్కటే. సృష్టి ఆది సమయం అనగా కాలచక్రంలో కలి యుగాంతం మరియు సత్యయుగ ఆరంభం సృష్టికి అంతమే ఆరంభమైన సృష్టియొక్క అంతమే ఆరంభమైన ఈ మహా సంధి సమయమును మనము ఉగాది అని అంటున్నాం. ఇదే నూతన యుగంలో నూతన సంవత్సరానికి ఆది సమయం. కాల చక్రంలో మొత్తం 5వేల సంవత్సరాలను కలిపి ఒక కల్పమని అంటారు. అందులో 4 యుగాలు సమభాగాలుగా ఖచ్చితంగా ఒక్కొక్క యుగానికి 1250 సంవత్సరాలు మాత్రమే ఉంటాయి. కాలచక్రంలో మొదటి భాగం సత్యయుగం (బంగారు యుగం), రెండవది త్రేతాయుగం (వెండి యుగం), మూడవది ద్వాపరయుగం (రాగి యుగం), నాల్గవది కలియుగం (ఇనుప యుగం). కలియుగ సృష్టి మహా పరివర్తన మరియు నూతన దైవీ సృష్టియొక్క ప్రారంభము కలిపి ఒక 100 సంవత్సరాలు. భగవంతుడు అవతరించిన ఈ శుభప్రదమైన సంగమ యుగమే పంచమ యుగంగా చెప్పవచ్చు. జనన మరణ రహితుడు సృష్టి ఆది మధ్యాంత జ్ఞానమును తెలిసిన వాడు. నిరాకారుడు, పరమ పిత, శివ పరమాత్ముడు. ప్రజాపిత బ్రహ్మ మానవీయ తనువులో దివ్య ప్రవేశము గావించి సృష్టి రహస్యాలను తెలియజేస్తున్నారు. జీవత్మలైన మనం ఈ కాలచక్రంలో సుఖ దుఃఖాలు, లాభ నష్టాలు, పాప పుణ్యాలు, మానావమానాలు, శీతోష్ణాలు, అనే వాటినన్నింటిని అనుభవిస్తాం. కానీ ఈశ్వరీయ జ్ఞానం ద్వారా అన్నింటినీ సమానంగా స్వీకరించే స్థిత ప్రజ్ఞత తయారవుతుంది. దీనికి గుర్తుగానే అన్నిరకాల రుచులు కలిసిన విశేషమైన చేదును స్వీకరిస్తూ ఉగాది పచ్చడిని మనం తినడంలో గల రహస్యం. శాస్త్రీయపరంగా చెప్పాలంటే శారీరక రుగ్మతలను తొలగించేందుకు ఇదొక ఔషధం వలె ఉపయోగించేందుకు మన పెద్దవాళ్లు నిర్ణయించారు. ఎవరైతే భగవంతుని జ్ఞానం తెలుసుకొని కష్ట నష్టాలను, సుఖదుఃఖాలను, మానపమానాలను, ఆదాయ వ్యయా లను, శీతోష్ణాలను సమానంగా ఒకేలాగా స్వీకరిస్తారో వారు నిత్య యోగి, నిత్య సంతుష్ట జీవితాన్ని గడపగలరు ఇదే సహజ రాజయోగ సిద్ధి.

కృతయుగం లేదా సత్యయుగంలో సంపూర్ణ నిర్వికారులు, 16 కళల సంపూర్ణులు, సూర్యవంశీయులైన శ్రీమన్నారాయణుడు, శ్రీ మహాలక్ష్మి 8 తరాలు పరిపాలిస్తారు. త్రేతాయుగంలో 14 కళా సంపూర్ణులు, సీతా రాములు 12 తరాలు పరిపాలిస్తారు. రాజారాముడైన శ్రీరాముడు, సీతాదేవి, గృహస్థ ధర్మములో ఉండేవారికి పరమ ఆదర్శనీయులు. ఆత్మల రాముడైన పతిత పావనుడు సీతారాముడు, మనోభిరాముడు, జనన మరణ రహితుడు అయిన పరమశివుడు. ఆత్మలను కళ్యాణం చేసుకునే కళ్యాణ రాముడు. త్రేతాయుగపు రాజారాముని పుట్టిన రోజు, ఆత్మారాముడైన శివ పరమాత్ముడు లోకకళ్యాణం చేసే రోజు శ్రీరామనవమి. భక్తి రహస్యాలను తెలుసుకోవడం ద్వారా మన మనస్సు పరమాత్మపై సహజంగానే కేంద్రీకరించగలం. శివపరమాత్ముడు వృద్ధ మానవుడైన ప్రజాపిత బ్రహ్మ శరీరంలో ప్రవేశించి ఆత్మల యొక్క శాశ్వత కర్మ ఫలాలను పంచయుగాల జ్ఞానమును పంచాంగ శ్రవణ రూపంలో వినిపిస్తున్నారు. జన్మలజన్మల కర్మలఫలాన్ని ఆశించేవారందరూ పరమాత్మ ప్రాప్తి 21 జన్మల వైకుంఠ ప్రాప్తిని పొందుతారు. ఈశ్వరుణ్ణి ధ్యానించి తరించండి.




కలియుగం ప్రథమ పాదంలో లేదు. అంతిమ దశలో ఉంది. బ్రహ్మ పగలు 2500 సంవత్సరాలు, బ్రహ్మ రాత్రి 2500 సంవత్సరాలు. సత్య త్రేతా యుగాలలో ఆది సనాతన దేవీ దేవతా ధర్మం అనగా లక్ష్మీ నారాయణులు, సీతారాముల రాజ్యంలో సంపూర్ణ పవిత్రత, సుఖ శాంతులతో అఖండ వైభవాలతో తులతూగుతుంది. ప్రతీ 5వేల సంవత్సరాలకు కాలచక్రంలో సృష్టి చరిత్ర, భౌగోళిక పరిస్థితులు ఎలా ఉన్నది అలా మొదలవుతుంది. జరిగినదే జరుగుతూ ఉంది. జరుగుతున్నది మళ్లీ జరగబోతుంది. ఏదీ క్రొత్తది కాదు. ఇదే సృష్టి కాలచక్రం యొక్క అద్భుతరహస్యం.

ఇట్లు
విశ్వశాంతి స్థాపనలో బ్రహ్మ కుమారీ, కుమారులు
విశాఖపట్నం
సెల్ : 8555857990, 9396523422.

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఉగాది నుంచి అందరికీ శుభాలే జరగాలి

ఉగాది పచ్చడి ఒక లేహ్యం లేదా లేపనంగా ఒక ఔషధం లా పని చేస్తుందని తెలిపారు.

ఉగాది విశిష్టతను తెలియజేసే భాధ్యతను తాము తీసుకున్నామని చెప్పారు.ఈ క్రమంలో చాలా ప్రాంతాలలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఉగాదిని కొత్త అమావాస్యగా కూడా పిలుస్తారని చెప్పారు.

వైజాగ్ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు

గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సమాజానికి సేవలందించే మీడియా మిత్రులందరూ సంతోషంగా ఉండాలన్నారు. ఈ ఉగాది నుంచి అందరికి అంతా బాగుంటుందని చెప్పారు.

ఈ ఏడాది జర్నలిస్టుల కోసం 8 సార్లు మెడికల్ క్యాంప్ లు విజేఎఫ్ తరుపున నిర్వహించడం జరిగిందన్నారు.

తన సొంత నిధులతో చాలా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చెప్పారు.విజేఎఫ్ ప్రతినిధులు నాగరాజ్ పట్నాయక్, దాడి రవికుమార్ ఇతర కమిటీ సభ్యుల సహకారంతో జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు.

ప్రజాపిత బ్రహ్మకుమారీస్ జర్నలిస్టుల మంచి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. ధనం అశాశ్వతమని, దానం శాశ్వతమని అన్నారు. మనం చేసే మంచి మనలను కాపాడుతుందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తాము ఎప్పుడు రాజీ పడబోమని అన్నారు.

అనంతరం డాక్టర్ వై.శ్రీనివాసరావు ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్, విశాఖ సమాచారం వ్యవస్థాపకులు ఎస్.వీరభద్రరావు, వైజాగ్ జర్నలిస్టు ఫోరం కార్యదర్శి దాడి రవికుమార్, ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజు పట్నాయక్, కమిటీ సభ్యులు ఎం.ఎస్.ఆర్.ప్రసాద్ ఈరోతి ఈశ్వరరావు, బ్రహ్మకుమారి సత్యవతి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టులకు ఉగాది కిట్ లను అందజేశారు.

### ఏపీకి ప్రత్యేక హెూదా ముగిసిన అధ్యాయం

నిత్యానందరాయ్ ఈ మేరకు సమాధానం ఇచ్చారు. 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఆర్థిక లోటు భర్తీకి 14వ ఆర్థిక సంఘం నిధులు కేటాయించిందన్నారు. దీంతో ప్రత్యేక, ఇతర రాష్ట్రాలకు మధ్య తేడా లేకుండా పోయిందన్నారు. హెూదాకు బదులుగా ఏపీకి ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించామని, ప్యాకేజీ కింద రూ.15.81 కోట్ల నిధులు విడుదల చేశామని నిత్యానందరాయ్ తెలిపారు.

### సంపూర్ణ ఆరోగ్యానికి యోగ అవసరం

ఉండడంతో పాటు వృద్దాప్యం దరిచేరాదని తెలిపారు. ఇటువంటి యోగ సాధన ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతీ స్కూలు విద్యార్థులకు యోగా తరగతి తప్పని సరిగా వ్యాయమ ఉపాధ్యాయునకు నేర్పాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎస్ ఎస్ వర్మ, వై. శ్రీనివాస రావు, ప్రధాన ఇంజినీరు రవి కృష్ణ రాజు, ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి బి సురేష్ కుమార్, డిసి(రెవెన్యూ) ఫణీరాం, కార్యదర్శి నల్లనయ్య, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ సి వాసుదేవరెడ్డి, జెడి(అమృత్) విజయ భారతి, పిడి(యుసిడి) కె వి పాపునాయుడు, డిపిఓ చక్రవర్తి, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, బొడ్డేపల్లి రాము, సింహాచలం, మల్లయ్య నాయుడు, పర్యవేక్షక ఇంజినీర్లు, ఇతర జివిఎంసి అధికారులు, యోగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, వాకర్సు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యానికి రాగిజావ



కాకినాడ, (విశాఖ సమాచారమ్): రాగిజావతో ఆరోగ్యం పరంగా అనేక ప్రయోజనాలు ఉన్నాయని, జగనన్న గోరుముద్ద-రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ విద్యార్థులకు సూచించారు. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి వర్చువల్‌గా రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ కలెక్టరేట్ వివేకానందహాల్ నుంచి జిల్లా విద్యాశాఖ అధికారులు, వివిధ పాఠశాలల విద్యార్థులతో కలిసి జాయింట్ కలెక్టర్ ఇలక్కియ హాజరయ్యారు. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం జాయింట్ కలెక్టర్.. విద్యాశాఖ అధికారులతో కలిసి విద్యార్థులకు రాగిజావ అందించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా ప్రతి మంగళ, గురు, శనివారాల్లో విద్యార్థులకు రాగి జావ అందించనున్నట్లు తెలిపారు. ఈ రాగిజావతో పిల్లలకు ఐరన్, కాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలు అందుతాయని.. తద్వారా విద్యార్థులకు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యం సొంతమవుతుందన్నారు. రోగనిరోధక శక్తిని పెంచేందుకు, రక్తహీనతను నివారించేందుకు ఈ జావ ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేందుకు పోషకాహారం తోడ్పడుతుందన్నారు. కాకినాడ జిల్లాలో 1,259 పాఠశాలల్లోని 1,62,962 మంది విద్యార్థులకు జగనన్న గోరుముద్ద పథకం ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఇలక్కియ వివరించారు.

ఆర్‌జేడీ జి.నాగమణి మాట్లాడుతూ విద్యార్థులకు మరిన్ని పోషక విలువలతో కూడిన ఆహారం అందించే లక్ష్యంతో జగనన్న గోరుముద్దలో భాగంగా రుచికరమైన, ఆరోగ్యకరమైన రాగిజావను అందించడం జరుగుతుందని తెలిపారు. ఓ మంచి ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో కేఎన్‌వీఎస్ అన్నపూర్ణ, డిప్యూటీ డీఈవో ఆర్‌జే డేనియల్‌రాజు, అసిస్టెంట్ డైరెక్టర్ (మధ్యాహ్న భోజనం) పి.నాగేశ్వరరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు హాజరయ్యారు.

# నిఘా వ్యవస్థను నిర్వీర్యం చేసి అక్రమాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే ద్వారంపూడి



కాకినాడ, (విశాఖ సమాచారమ్): నిఘా వ్యవస్థను నిర్వీర్యం చేసి అసాంఘిక, సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి పాల్పడుతున్నాడని, స్మార్ట్ సిటీ కమాండ్ కమ్యూనికేషన్ సెంటర్ మూతపడడానికి కారణం ఎమ్మెల్యే అని, రౌడీలు, గుండాల, దోపిడీల నగరంగా కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి మార్చేసాడని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు.

మంగళవారం స్మార్ట్ సిటీ కార్యాలయంలో ఉన్న కమాండ్ కంట్రోల్ అండ్ కమ్యూనకేషన్ సెంటర్ను ఆయన సందర్శించి నిలిచి పోయిన సీసీ కెమెరాల నిర్వహణ వ్యవస్థను పరిశీలించారు.

అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 98 కోట్ల రూపాయలతో ప్రజా శ్రేయస్సు దృష్ట్యా ఏర్పాటు చేసిన నిఘా కెమెరాల వ్యవస్థ ప్రస్తుత ఎమ్మెల్యే ద్వారంపూడి నిర్వీర్యం చేసి రౌడీలు, గూండాలతో బాటుగా దొంగలను ప్రోత్సహించి తన చీకటి సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటున్నారని, గతంలో నగరంలో ఏ మూలన నేరాలు జరిగినా దొంగలను సిసి కెమెరా పుటేజ్ సహకారంతో ఆ కేసులను ఛేదించి ప్రజలకు మేలు జరిగేదని, ప్రస్తుతం నగరంలో ఆ పరిస్థితి లేదన్నారు. నేరాలు, రౌడీయిజం, గూండా గిరి చేసే వాళ్ళు ఎమ్మెల్యే ద్వారంపూడి మనుషులే కావడం విశేషమన్నారు. కేవలం 6 కోట్ల రూపాయల నిధులు స్టేర్ లైట్ కంపెనీకి చెల్లించకుండా ఎమ్మెల్యే ఆదేశించిండంతో నగర పాలక సంస్థ నిధులు చెల్లించకపోవడంతో వల్ల నిఘా వ్యవస్థ నిర్వహణ నిర్వీర్యం అయిందని, దీని కారణంగా కాకినాడ నగరంలో దోపిడీలు, చైన్ స్నాచింగ్, ట్రాఫిక్ సమస్యలు అధికమయ్యాయని, తన అక్రమ వ్యాపారాలు వెలుగులోకి వస్తాయనే కమాండ్ కమ్యూనికేషన్ సెంటర్ ను వినియోగములోకి తీసుకురాకుండా నిధులు సాకు చూపుతున్నాడని, కాకినాడ కార్పొరేషన్ నిధులను ఇష్టారాజ్యంగా దోచుకుతింటున్న ఎమ్మెల్యేకు కమ్యూనికేషన్ సెంటర్ కు నిధులు కొరత వచ్చిందా అని ప్రశ్నించారు. కాకినాడ నగరంలో రౌడీలను, గూండాలను ఎమ్మెల్యే తన స్వార్థ ప్రయోజనాల కోసం పెంచి పోషిస్తున్నాడని దీని కారణంగా ప్రశాంత వాతావరణ కలిగిన కాకినాడ నగరంలో దొంగతనాలు, లూటీలు, చైన్ స్నాచింగ్లు, గంజాయి, మాదకద్రవ్యాలు, అధికమయ్యాయని, కాకినాడ నగరపాలక సంస్థ స్పెషలాఫీసర్ జిల్లా కలెక్టర్ దీనిపై ప్రత్యేక దృష్టి సారించి కాకినాడ స్మార్ట్ సిటీ కమాండ్ కమ్యూనికేషన్ సెంటర్ ను వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, మాజీ కార్పొరేటర్లు పలివెల రవి అనంత కుమార్, తుమ్మల సునీత రమేష్, ఒమ్మి బాల కామేశ్వరరావు, అంబటి చిన్న, బంగారు సూర్యావతీ సత్యనారాయణ, గుజ్జు దుర్గ బాబు, గదుల సాయిబాబా, కొల్లాభక్తుల అప్పారావు, ఎంఏ ఖాన్, ఎం.డి అన్సర్, ఎస్కే రహీమ్, ఎవిడి మెంటారావు, గాది శివరామకృష్ణ, చింతలపూడి రవి, బొచ్చా దాసు, జొన్నాడ వెంకటరమణ, మూగు రాజు, చీకట్ల బుజ్జి, పెదపూడి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

బుధవారం 22-03-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత ఋతువు
చైత్ర మాసం

తిథి : శు. పాడ్యమి రా. 09.53
నక్షత్రం : ఉత్తరాభాద్ర సా. 05.00
వర్జ్యం : తె. 04.37 ల 06.11




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


### ఇంద్రకీలాద్రిపై రేపటి నుంచి వసంత నవరాత్రోత్సవాలు



విజయవాడ: బెజవాడ ఇంద్రకీలాద్రి కనకదుర్గ అమ్మవారి ఆలయంలో మంగళవారం ఉగాది సందర్భంగా అమ్మవారి దర్శనం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని ఆలయ అధికారులు తెలిపారు. శుభకృత నామసంవత్సరం ఉగాది పర్వదినం పురస్కరించుకొని రేపటి నుంచి 31వ తేదీ వరకు వసంత నవరాత్రోత్సవములు జరుగుతాయి.

వసంత నవరాత్రోత్సవముల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పుష్పార్చణములు, అలాగే ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం తెల్లవారుజాము 3 గంటలకు సుప్రభాత సేవ.. అనంతరం అమ్మవారి అంతరాలయం, ఉపాలయాల్లోని దేవతా మూర్తులకు స్నపనాభిషేక కార్యక్రమం జరుగుతుంది. తర్వాత ఉదయం 9 గంటలకు అమ్మవారి సర్వదర్శనం ప్రారంభమవుతుంది. సాయంత్రం 6 గంటలకు రథోత్సవం జరుగుతుంది.

### జగన్ సర్కార్‌కు షాక్ ఇవ్వనున్న సీపీఎస్ ఉద్యోగులు !

అమరావతి: జగన్ సర్కార్‌కు సచివాలయ సీపీఎస్ ఉద్యోగులు మరో షాక్ ఇవ్వనున్నారు. ఈనెల 23న సీఎస్, ఆర్థిక కార్యదర్శికి వినతిపత్రం ఇవ్వాలని ఈ మేరకు నిర్ణయించారు. గురువారం (23వ తేదీ) సీపీఎస్ ఉద్యోగులందరూ.. తమ శాఖ కార్యదర్శికి వినతిపత్రం అందజేయాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3 లక్షల సీపీఎస్ ఉద్యోగులకు జగన్ ప్రభుత్వం ఈ ఏడాది జీతంలో 10 శాతం మినహాయించింది. ఈ మొత్తాన్ని ప్రభుత్వ వాటాతో కలిపి.. ఉద్యోగుల పెన్షన్ ఖాతాకు ప్రభుత్వం జమచేయలేదు. ఈ ఆర్థిక సంవత్సరంలో 90 శాతం జీతం ఇచ్చి... ఐటీ మాత్రం మొత్తం జీతానికి ఎలా వసూలు చేస్తారని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు.

# "గుల్జారీలాల్ నందా"

తన ఇంట్లో అద్దెకు ఉన్న ఓ వృద్ధుడిని అద్దె బకాయి ఉందంటూ ఇంటి యజమాని వెళ్లగొట్టాడు. వృద్ధుడి వయస్సు 94 సంవత్సరాలు. పాత ఇనుప మంచం, రెండు అల్యూమినియం ప్లేట్లు,ప్లాస్టిక్ బకెట్,చిరిగిన బెడ్ కవర్‌ను ఇంటి యజమా ని రోడ్డుపై విసిరేశాడు. వృద్ధుడు తనకు కొంత సమ యం ఇవ్వాలని ఇంటి యజ మానిని వేడుకున్నాడు. ఇతర వ్యక్తులు కూడా వృద్ధు నిపై జాలిపడి ఇంటి యజ మానిని వృద్ధుడికి కొన్ని రోజు లు సమయం ఇవ్వాలని కోరా రు. ఇంటి యజమాని అయిష్టం గానే అంగీకరించాడు. అక్కడ గుమిగూడిన కొందరు వృద్ధుడి చెల్లాచెదురుగా ఉన్న వస్తువు లను ఇంట్లోకి తీసు కెళ్లారు. అటుగా వెళ్తున్న ఓ జర్నలిస్టు ఈ ఘటనను చూశాడు. తాను పనిచేసే వార్తాపత్రికలో ఇలాంటి దుర్వినియోగాన్ని ప్రచురించాలనే ఆలోచనతో తన పత్రికా కార్యాలయానికి వెళ్లాడు. అక్కడ జరిగిన కార్యక్రమాల ను కొన్ని ఫొటోలు కూడా తీశా డు. దాని గురించి వార్తలు రాస్తా డు.దానికి హెడ్ లైన్ పెట్టాడు. "క్రూరమైన ఇంటి యజమాని ద్వారా వృద్ధులకు అన్యా యం.." ఈ సంఘటనలన్నింటి గురిం చి తాను రాసిన కథనాలన్నిం టినీ తను పనిచేస్తున్న వార్తా పత్రిక ఎడిటర్‌కి చూపిస్తాడు. తన రిపోర్టర్ తెచ్చిన రిపోర్టు చదువుతూ...అక్కడ జరిగిన సంఘటన ఫొటో చూసి, న్యూస్ పేపర్ ఎడిటర్ ఒక్క క్షణం ఉలిక్కిపడ్డాడు.వెంటనే తన



విలేఖరిని అడిగాడు. "ఈ ఫొటోలో ఉన్న పెద్దాయన నీకు తెలుసా...?" రిపోర్టర్ "నో" అని తల ఊపా డు. మరుసటి రోజు తన వార్తా పత్రిక మొదటి పేజీలో పెద్ద అక్షరాలతో నివేదిక ప్రచురించ బడింది. "గుల్జారీలాల్ నందా"భారత మాజీ ప్రధాని,దయనీయ స్థితి లో!" అనే శీర్షికతో ప్రచురించ బడింది. ఆ రిపోర్టులో మాజీ ప్రధాని నందా ఇంటి యజమానికి అద్దె కట్టలేక ఓనర్ తన బెడ్ కవర్ ను రోడ్డుపై పడేసిన ఘటన గురించి రాసి ఉంది. ముందుకు వెళితే...ఈ రోజు ఒకసారి ఎన్నికైన వారు కూడా కోటీశ్వరులు అవుతారు.

అయితే... రెండుసార్లు ఆపద్ధర్మ ప్రధాని గా పదవీ బాధ్యతలు చేపట్టి ఎన్నో ఏళ్లు కేంద్ర మంత్రిగా పని చేసిన ఆయన దగ్గర నివ సించడానికి సొంత ఇల్లు కూడా లేదు. నిజానికి గుల్జారీలాల్ నందాకు ప్రతి నెలా ఐదు వందల రూపా యల భత్యం ఉండేది.

కానీ... ఆ భత్యానికి తాను స్వాతం త్ర్య సమరయోధుడినని చెప్పి ఐదు వందల రూపాయ ల భృతిని స్వీకరించేందుకు నిరాకరించాడు.

అయితే... అప్పుడు అతని స్నేహితులు కొందరు మీరు ఐదు వందల రూపాయల భృతిని నిరాకరిం చినట్లయితే మీ కడుపుని ఏమి చేస్తావు అని అతనికి చెప్పి అతను భత్యం తీసుకు నేలా చూశాడు.

నివేదిక వెలువడిన మరుసటి రోజే కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధి కారులు ఆయన నివాసముం టున్న ఇంటికి చేరుకున్నారు. అధికారుల హడావిడి వారి వెంట వచ్చే ప్రభుత్వ వాహనా లను చూసి ఇంటి యజమాని ఆశ్చర్యపోతాడు. అప్పుడు అతనికి తెలుస్తుంది. ఆయన ఇంట్లో అద్దెకుండేది "మాజీ ప్రధాని" అని తెలుసు కుంటాడు. ఆయనే గుల్జారీలాల్ నందా. వెంటనే ఇంటి యజమాని తన ను క్షమించమని గుల్జారీలాల్ నందా కాలు పట్టుకుంటాడు.

ప్రభుత్వ నివాసం మరియు ప్రభుత్వ ప్రయోజనాలను పొందాలని అధికారులు నందాను అభ్యర్థించారు.

కానీ... గుల్జారీలాల్ నందా అంతే సున్నితంగా తిరస్కరిస్తాడు. తన చివరి శ్వాస వరకు సాధా రణ పౌరుడిలా జీవిస్తా నన్నా డు. నందా ను 1997లో "భారత రత్న"తో సత్కరించారు. ఆయన జీవితం నేటి రాజకీ య నాయకులతో సరిపోలడం లేదు. ఆయన మనల్ని విడిచిపెట్టి నేటికి 23 ఏళ్లు.







# విశాఖ సమాచారమ్

బుధవారం 22-03-2023


## మనో వైకల్యం

ఒక రాజ్యం లో ఒక రాజు ఉండేవాడు అతనికి ఒక కాలు, ఒక కన్ను మాత్రమే వున్నాయి. కానీ ఆ రాజు చాలా తెలివైనవాడు మరియు ధైర్య వంతుడు కాబట్టి ఆ రాజ్యంలోని ప్రజలందరూ సంతోషంగా ఉన్నారు. ఒకసారి రాజు తన బొమ్మను గీయించాలని ఎందుకో ఆలోచన వచ్చింది. అప్పుడు రాజు దేశ విదేశాల నుండి చిత్రకారులను పిలిపించాడు. ఒకరికి మించిన ఒకరు చిత్ర కారులు రాజసభ ముందు హాజరు అయ్యారు. రాజు అందరకి నమస్కరించి వారందరికి తన అందమైన బొమ్మను గీయాలని కోరాడు దానిని రాజదర్బార్ లో ఏర్పాటు చేయాలనుకున్నట్లు చెప్పాడు.

చిత్రకారులందరూ ఆలోచించడం మొదలు పెట్టారు, రాజు మొదటి నుంచి వికలాంగుడు కదా, అలాంప్పుడు అతని చిత్రాన్ని అందంగా గీయడం ఎలా ? ఇది సాధ్యం కానే కాదు మరియు చిత్రం అందంగా లేకపోతే రాజుకు కోపం వచ్చి శిక్షిస్తారు అని అలోచించి అక్కడున్న చిత్రకారులు అందరూ కూడబలుక్కొని రాజు బొమ్మను గీయడానికి నిరాకరించారు. అంతే కాకుండా రాజు అంగ వైకల్యాన్ని ప్రస్తావిస్తూ పుట్టుకతో రాని అందం బొమ్మలో ఎలా వస్తుంది, కుంటి రాజు గుడ్డి కన్ను అయినా ఈ రాజుకు అందంగా కనబడాలనే కోరిక ఏమిటో, ఇలా చిత్రకారులని పిలిచి ఇబ్బంది పెట్టేకన్నా తనను వైకల్యంతో పుట్టించిన దేవుణ్ణి అడగాల్సింది అంటూ వారిలో వారు గుసగుసలు పోతూ పైకి అచేతనంగా మా వల్ల కాదు ప్రభూ అంటూ పక్కకు తప్పుకున్నారు, కానీ ఆ చిత్రకారుల సమూహంలోని ఒక యువ చిత్రకారుడు మాత్రం తాను రాజు గారి బొమ్మను అత్యంత అద్భుతంగా గీస్తానని, వెనుక నుండి చేయి పైకెత్తి, రాజా నేను మీ బొమ్మను చాలా అందంగా నేను గీయగలను మీకు చాలా నచ్చుతుంది అన్నాడు. అది విన్న మిగితా చిత్రకారులు ఈ పిల్లకాకి చిత్రకారునికి రాజు చేతిలో శిక్ష ఖాయం అనుకుని లోలోపల సంతసిస్తూ, పైకి అతన్ని చాటుగా వారిస్తూ ఏమి జరుగునో అని కుతూహలంతో చూస్తున్నారు, అప్పుడు చిత్రకారుడు రాజు ఆదేశాలతో చిత్రాన్ని గీయడంలో నిమగ్నమయ్యాడు . కొంత సేపటి తరువాత ఒక చిత్రాన్ని గీశాడు.

రాజు ఆ చిత్రాన్ని చూసి చాలా సంతోషపడ్డాడు. కానీ చిత్రకారులందరూ ఆశ్చర్యపోతూ ఎలా గీశాడా అని ఉత్సుకతతో వారి వేలిని వారి దంతాల క్రింద నొక్కి పెట్టి యువకుడు గీసిన చిత్రాన్ని చూస్తూనే, ఆ యువకుని సమయస్ఫూర్తికి తెలివితేటలకు ఆశ్చర్యంతో ప్రూన్పడిపోయారు. ఆ చిత్రకారుడు ఆ చిత్రాన్ని రాజు గుర్రంపై ఒక కాలు పూర్తిగా కనిపించే విధంగా కూర్చున్నాడు, మరియు ఇంకో కాలు గుర్రానికి అవతలి వైపు ఉంది, మరియు రాజుగారి జులపాల జుట్టు గాలికి ఎగురుతూ రాజు కంటిపైన కప్పబడినట్లు ఉంది! పక్కన చెట్లన్నీ రాజుకు వ్యతిరేక దిశలో గాలికి వంగి పోతున్నట్టు భ్రమించేలా గీశాడు, రాజు అతని తెలివికి చాలా సంతోషించాడు. ఆ చిత్రకారుడు రాజు యొక్క అంగవైకల్యాన్ని ఎంత తెలివిగా ఒక అందమైన చిత్రంగా గీశాడు. అతని అద్భుతమైన పనితీరును రాజు ఎంతగానో మెచ్చుకుని అతనికి చాలా బహుమతులు మరియు ధనాన్ని ఇచ్చాడు.


కాబట్టి మనం కూడా ఎదుటి వారి లోపాలను చూడకుండా, వారి యొక్క విశేషతల పైన, వారి మంచితనంపైన దృష్టి పెట్టాలి. ఈ రోజుల్లో చాలా మంది ప్రజలు ఎదుటివారి లోపాలను చాలా త్వరగా వెతుకుతారు, మనలో ఎన్ని లోపాలు వున్నా ఇతరుల లోపాలువెతకడంలో ఎప్పుడూ అత్యంత శ్రద్ధ చూపుతారు. వాళ్ళు ఇలాంటి వారు, అలాంటివారు అని ప్రచారం చేస్తారు, కానీ వారిలోని గొప్పతనాన్ని మాత్రం పట్టించుకోరు, ప్రతికూల పరిస్థితులలో కూడా మనం సానుకూలంగా ఆలోచించాలి, మరియు మనకున్న సానుకూల ఆలోచన విధానమే మన సమస్యలన్నింటి నుండి మనల్ని రక్షిస్తుంది.

## ఉత్తరాంధ్ర అభివృద్ధికి బంగారు బాటలు వేయాలి



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం శాసన సభలో అన్ని రాజకేయ పార్టీలు తీర్మానం చేయాలి ఉత్తరాంధ్ర అభివృద్ధి సమాఖ్య అధ్యక్షుడు మజ్జిదేవిశ్రీ పిలుపు ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం అన్ని రాజకీయ పార్టీలు కలిసి పనిచేయాలని ఉత్తరాంధ్ర అభివృద్ధి సమాఖ్య అధ్యక్షుడు, ప్రజాగాయకుడు మజ్జిదేవిశ్రీ పిలుపునిచ్చారు ఉత్తరాంధ్రలో అనేకమైన జీవనధులు, వనరులు ఉన్న నేటికి అభివృద్ధుకి నోచుకోలేదని ఆవేదన వెలిబుచ్చారు స్వాతంత్రం వచ్చిన నుండి నేటి వరకు ఏ ఒక్క రాజకేయ పార్టీ ఉత్తరాంధ్ర కోసం చిత్తశుద్ధిగా పని చేయలేదని అన్నారు నిత్యం కరువు తో అల్లాడుతున్న నా ఉత్తరాంధ్ర ను ఇప్పుడున్న నేతలు పట్టించు కోలేదని అన్నారు ఉత్తరాంధ్ర రైతులు వ్యవసాయ కూలీలు రోజు వందలకొలది కుటుంబాలు వలసలు పోతున్నాయని అన్నారు వలసలు అపలేని రాజకీయాలు ఎందుకు చేస్తున్నారో అర్ధం కావడం లేదని దుయ్యబట్టారు,సుజల స్రవంతి పూర్తి చేయడం ద్వారా ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుంది అని అన్నారు రైతే రాజు అని అన్ని ప్రభుత్వాలు అంటున్న ఆచరణలో అది సాధ్యం కావడం లేదని అన్నారు ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం శాసన సభలో అన్ని రాజకీయ పార్టీలు కృషి చేయాలని అన్నారు శాసన సభలో ఒకరిని ఒకరు తిట్టుకోకుండా ప్రజా సమస్యలు పై పోరాడాలని పిలుపునిచ్చారు ఒకరిని ఒకరు బూతులు తిట్టుకోకుండా ఉండాలని హితువు పలికారు విలువైన శాసన సభ సమయాన్ని వృధా చేయకుండా సమస్యలు పై స్పందించాలని మజ్జిదేవిశ్రీ అన్నారు ఒక్కడంటే ఒక్కడు కు కూడా సమస్యలు పై అవగాహన లేదని కేవలం ఒకరి మీద ఒకరు నోరూపారేసుకోవడం చూసిన ప్రజలకు ఇబ్బంది కరంగా ఉంటాదని అన్నారు ఇప్పటికైనా అన్నీ రాజకీయ పార్టీ నాయకులు ప్రజా సమస్యలు పై స్పందించాలని కోరారు.

## బడి పిల్లలకు మరో పోషకాహారం అందించిన జగనన్న ప్రభుత్వం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి అందించే జగనన్న గోరుముద్దలో మరో పోషకాహారం రాగి జావా నేటి నుండి బడి పిల్లలకు ఉదయం పూట అందించడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె 98వ వార్డు అడవివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్దలో భాగంగా మరో పోషకహారం అయిన రాగి జావా ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి బడికి వెళ్లే పిల్లలకు కనీస పౌష్టికాహారం అందించాలని ఉద్దేశంతో జగనన్న గోరుముద్దలో మరో పోషకాహారాన్ని నేటి నుండి ఉదయం పూట రాగి జావాను అమరావతి తమ క్యాంపు కార్యాలయం నుండి లాంఛనంగా ప్రారంభించడం వీక్షించామని, అనంతరం ఆడివివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. జగనన్న రాష్ట్ర వ్యాప్తంగా 44,392 మంది ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలోని 37,63,698 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ.86 కోట్ల రూపాయలు అదనంగా ఈ రాగిజావ కోసం ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు. బడి పిల్లలకు ఆరోగ్యంగా ఉండేందుకు ఐరన్, కాల్షియం వంటి పోషకాలు అందించి వారిలో రక్తహీనత ఇతర పోషక లోపాలను నివారించేందుకు ప్రతి మంగళవారం, గురువారం, శనివారం బెల్లం తో కూడిన రాగిజావను అందించడం జరుగుతుందని తెలిపారు. జగనన్న గోరుముద్ద లో భాగంగా ఇప్పటికే వారానికి 15 రకాల పోషకాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రతిరోజు మెనూ మార్చి రుచికరమైన, ఆరోగ్యకరమైన, నాణ్యతతో, పోషక విలువలతో కూడిన మెరుగైన మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో 98వ వార్డు కార్పొరేటర్ పి వరాహ నరసింహరావు, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ప్రధానోపాధ్యాయుడు పైడి రాజు, వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ వరం బాబు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావ పంపిణీ




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి 82 వ వార్డు గాంధీనగరం జీవీఎంసీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ల్లో విద్యార్థులకు రాగి జావ అందించే కార్యక్రమాన్ని వార్డు కార్పొరేటర్ మందపాటి సునీత మంగళవారంప్రారంభించారు.

ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా వైయస్ఆర్సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత మాట్లాడుతూ మాట్లాడుతూ దేశానికే ఆదర్శంగా రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విశేష కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థులకు మంచి పోషక విలువలతో కూడిన జగనన్న గోరు ముద్ద తో పాటు, అదనంగా రాగి జావ ను కూడా అందజేస్తున్నారని కొనియాడారు. పట్టణం లోని అన్ని పాఠశాలలను నాడు నేడు పథకంలో అభివృద్ధి చేయడానికి స్థానిక శాసనసభ్యులు, మంత్రి గుడివాడ అమర్నాథ్ కృషి చేస్తున్నారని వివరించారు. అన్ని పాఠశాలల్లో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించడానికి ఆయన చర్యలు చేపట్టారన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు. డి విశ్వేశ్వరరావు, ఎం ఉమామహేశ్వరరావు, పార్టీ నాయకులు.. కొండూరు రవీంద్ర, ఆకుల సంతోష్, నంబారి అప్పారావు, పలకా వాసు, జి శేషగిరిరావు, బి ఎస్ ఎల్ శర్మ, శివలక్ష్మి, కోన ఉమా, పేలూరి కళ్యాణ్, డొంక సత్తిబాబు, బొండా వాసు తదితరులు పాల్గొన్నారు. అలాగే సత్యనారాయణపురంలో ఉన్న జడ్పీ పాఠశాలలో కూడా విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## బడి పిల్లలకు రాగి జావ ప్రారంభించిన.. వైకాపా సీనియర్ నాయకులు అప్పారావు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ బీసీ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జగనన్న గోరుముద్ద పథకం లో భాగంగా రాగిజావ ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం గ్రామ వై సి పి సీనియర్ నాయకులు ,గ్రామ పాఠశాల అభివృద్ధికి కారకులైన పైల అప్పారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాగిజావతో విద్యార్థులలో రక్తహీనత పౌష్టికాహార లోపం పోగొట్టవచ్చుని పిల్లలు ఐరన్ కాల్షియం లోటుపాటు లేకుండా ఆరోగ్యవంతంగా ఉండాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మనోరంజని, ఉపాధ్యాయులు నిర్మలకుమారి , శాంతి, మరియు పి ఎం సి సభ్యులు పాల్గొన్నారు.

## తీవ్ర మనస్థాపనతో యువకుడు ఆత్మహత్య




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలోని జగదాంబ సెంటర్ సమీపంలో రాఘవేంద్ర లాడ్జిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఫ్యాన్ హుక్కుకు ఉరి వేసుకొని ప్రాణాలు తీసుకున్నాడు. రెండు రోజుల క్రితం జరిగిన ఈ సంఘటన మంగళవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. అతడు ఉంటున్న హొటల్ గది రూములో నుంచి దుర్వాసన వస్తుండడంతో, ఎంత కొట్టినా గది తలుపులు తెరుచుకోకపోవడంతో అనుమానం వచ్చిన హొటల్ సిబ్బంది టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించడంతో విషయం బయటపడింది. ఈ సంఘటనపై టూ టౌన్ సీఐ తిరుమల రావు ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి. గాజువాక ములగడ హౌసింగ్ బోర్డ్ కాలనీ చెందిన బిరుసు రాజేష్ కుమార్ ( 28) బీటెక్ చదువుకున్నాడు. హైదరాబాద్ అమెజాన్ లో కొద్దికాలం పనిచేసి ఆ తర్వాత మానేశాడు. విలాసాలకు బాగా అలవాటు పడి మద్యానికి బానిస అయిన అతడు గత కొద్ది కాలంగా తీవ్ర మనస్తాపంతో ఉన్నాడు. మాజీ ఆర్మీ ఉద్యోగి అయినా తన తండ్రి ప్రస్తుతం ఇండియన్ ఆయిల్ కార్పొరేషనశాఖలో సెక్యూరిటీ ఉద్యోగం చేస్తున్నాడు. తండ్రిని ఖర్చులు కోసం ఇటీవల రాజేష్ కుమార్ డబ్బులు అడిగాడు. తండ్రి లేదనడంతో ఇంట్లో వాళ్లకు ఫోన్ కూడా చేయడం మానేశాడు. కాగా ఈ నెల 15వ తేదీన నగరంలోని జగదాంబ సెంటర్లో గల రాఘవేంద్ర లాడ్జిలో దిగి నాలుగు రోజులు బస చేశాడు. గడిచిన రెండు రోజులుగా ఈ రూమ్ తలుపులు తెరుచుకోకపోవడం, తీవ్ర దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం అందించగా వాళ్లు తలుపు గది తెరిచి రాజేష్ కుమార్ ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ తరలించారు. కేసు నమోదు చేసి టూ టౌన్ సీఐ తిరుమలరావు నేతృత్వంలో సిబ్బంది దర్యాప్తు చేస్తున్నారు.

## భక్తులకు అల్పాహారం వితరణ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ గ్రామంలో శ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి పండుగ సందర్భంగా మంగళవారం ఆలయం వద్ద భక్తులకు టిడిపి శ్రేణులు మండల యువజన నాయకుడు పైలా చిన్న అక్కునాయుడు, వర్రీ చంద్రశేఖర్, పైలా కృష్ణ, చుక్క మురళి, గండి సన్యాసినాయుడు, బొడ్డు రమేష్ ధన సహాయముతో ఏర్పాటుచేసిన అల్పాహారాన్ని భక్తులకు అందజేశారు.

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని, తారువ గ్రామానికి చెందిన రాయపురెడ్డి జమ్మయ్య కుమారుడు సూరిబాబు (సురేష్) గత నెల 11న స్టీల్ ప్లాంట్ లో అగ్నిప్రమాదానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందారు. కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులలో ఉండటంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు దీని నిమిత్తం అయిన ఖర్చును వివరాలుతో సహా సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించి ప్రత్యేక చొరవతో సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్లి ఈ మేరకు సూరిబాబుకి వైద్యానికి అయిన 10,00,000/- లక్షల రూపాయలు పూర్తి నగదు మంజూరు చేశారు. ఈ చెక్ ను సదరు కుటుంబ సభ్యులకు ఉప ముఖ్యమంత్రి తారువ లోని క్యాంప్ కార్యాలయంలో అందజేశారు.

## పరవాడలో ఘనంగా శ్రీ శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రమైన పరవాడ లో శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి జాతరను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, మాజీ సర్పంచులు చుక్క రామునాయుడు, పైలా అప్పారావు, ఉప సర్పంచ్ బండా రామారావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి , తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం చేసుకొని ఆలయ వద్ద ఏర్పాటుచేసిన భారీ అన్న సమారాధనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు,మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ చల్ల కనకరావు, వై.సి.పి నాయకులు పైల హరీష్,సిరిపురపు అయ్యబాబు, వర్రీ హరి, గంగరాజు, బండారు సింహాచలం నాయుడు, చిరికి కృష్ణ, ఆలయకమిటీప్రతినిధులు గౌరుపూటి రమణ, గౌరుపుటి అయ్యబాబు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో కొవిడ్ కొత్త వేరియంట్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మాస్క్ ధరిస్తే మేలు వైద్యులు ఇండియాలోకి SARSCOV2 (కొవిడ్). కొత్త వేరియంట్ XBB1.16 (అర్క్యూటస్ ) ప్రవేశించిన క్రమంలో ట్విటర్ వేదికగా వైద్యులు అవగాహన కల్పిస్తున్నారు. 'కోవిడ్ కొత్త వేరియంట్తో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్క్ ధరించాలి. భయాందోళన చెందాల్సిన పనిలేదు. కానీ, ఇండోర్ క్లోజ్డ్ రూమ్లలో గుమికూడినప్పుడు మరింత జాగ్రత్త అవసరం. పాఠశాల గదుల్లో వెంటిలేషన్ను పెంచడంపై దృష్టి పెట్టాలి' అని వైద్యులు సూచించారు.

## ప్రమాదవశాత్తు జారిపడి గర్భిణీ మృతి



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రమాదవశాత్తు జారిపడి గాయపడిన గర్భిణీనీ చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందిన సంఘటన చోటు చసుకుంది . ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం మండలంలోని తాజంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చీమల బైలు సమీప చెరువీధి గ్రామానికి చెందిన గర్భిణీ పాంగి దానిమ్మ ప్రమాదవశాత్తు జారిపడి స్పృహ కోల్పోయింది. కుటుంబ సభ్యులు ఆమెను హుటాహుటిన చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

# ఏడాదిలో 486 న్యూరో సర్జరీలు!



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో ఏడాది వ్యవధిలో 486 న్యూరో సర్జరీలు చేశామని ఆ సంస్థ డ్కెరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు వెల్లడిరచారు. అదే విధంగా బ్రెయిన్ స్ట్రోక్‌కు సంబంధిత చికిత్సలెన్నో జరిపించామని, ఆర్థో సేవలు, 70మందికి పీఆర్‌డీ థెరపీ, హెడ్, నీ ట్రాన్స్‌ప్లాంటేషన్, స్పైనల్ లాప్రోస్కోపీ వంటి సేవలు నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నిత్యం విమ్స్‌కు కనీసం 600నుంచి 700ఓపీలుంటాయని, రమారమి 200లకు తక్కువ లేకుండా ఇన్‌పేషెంట్లు ఉంటున్నారని గుర్తు చేశారు. తమ వద్ద ఐసీయూ, వెంటిలేటర్, ప్రత్యేక వైద్యుల సహాయం అందుబాట్లోనే ఉంటాయని, ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల నుంచి రోగులొస్తున్నారన్నారు.

**త్వరలో 'స్పైనల్ రిహాబిలిటేషన్ సెంటర్'**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో త్వరలో విమ్స్‌లో 'స్పైనల్ రిహాబిలిటేషన్ సెంటర్' ఏర్పాటు కానుందని, ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయని, ఆ సెంటర్ కనుక విశాఖలో ఏర్పాటైతే ఏపీలోనే అది తొలి సెంటర్ అవుతుందని డాక్టర్ రాంబాబు స్పష్టం చేశారు. వైద్య పరికరాలొస్తే వైద్యం చేసేందుకు వైద్యులు సిద్ధంగా ఉన్నారన్నారు. అందుకోసం ఓ హాలుతో పాటు 20బెడ్‌లు, గ్రౌండ్, క్రీడా పరికరాల ఏర్పాటుకు రంగం సిద్ధం చేశామన్నారు. విమ్స్‌లో పనిచేసేందుకు వైద్య సిబ్బంది ఆశక్తి చూపిస్తుంటారని, ఇక్కడన్ని రకాల వసతులుండడంతో పాటు ప్రభుత్వ సహకారం కూడా కారణమన్నారు. సిబ్బంది లంచం తీసుకుంటే ఫిర్యాదివ్వవచ్చని, సమయ పాలన ఇక్కడ కచ్చితంగా పాటిస్తున్నామన్నారు. అదే విధంగా ఇక్కడ త్వరలో సిటీ డయాగ్నస్టిక్ సెంటర్ కూడా రానుందని, నగరంలో మరే ఆస్పత్రిలోనూ లేనంతగా ఉచితంగా సేవలు అందుబాట్లోనే ఉంటాయన్నారు. కేథల్యాబ్ సేవలు కూడా రానున్నాయన్నారు. రోగుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. త్వరలో 35స్పెషల్ వైద్యుల పోస్టుల్ని భర్తీ చేస్తున్నట్టు తెలిపారు.

**ఆరోగ్య శ్రీ పథకానికి స్పెషల్ టీం**

విమ్స్‌లో మరెక్కడా లేని విధంగా ఆరోగ్య శ్రీ పథక పరిశీలనకు 15నుంచి 20మందితో కూడిన ప్రత్యేక వైద్యుల బృందాన్ని ఏర్పాటు చేశామని డ్కెరెక్టర్ డాక్టర్ రాంబాబు తెలిపారు. ఆరోగ్య శ్రీలో పూర్తి ఉచితంగానే వైద్య సేవలుంటాయన్నారు. పల్మనాలజీ, చెస్ట్ ఫిజిషయన్, ఈఎన్‌టీలో కాక్లియర్ ఇంప్లాంటేషన్, జనరల్ మెడిసిన్, వైరల్ జ్వరాల్కెన మలేరియా, ట్కెఫాయిడ్ తదితర వాటికి ఆత్మసాక్షిగా సిబ్బంది వైద్య సేవలందిస్తున్నట్టు తెలిపారు. విమ్స్‌లో 33మంది వైద్యులు, 212మంది నర్సులు, 200మంది వైద్య సిబ్బంది, 70మంది కార్యాలయ సిబ్బంది, 40మంది టెక్నీషియన్లు, నలుగురు ఫిజియో థెరపిస్టులు, 70మంది పారిశుద్ధ్య సిబ్బంది, 50మంది సెక్యూరిటీ సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. విమ్స్‌లో ప్రభుత్వ సహకారంతో మరింత మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రయత్నిస్తున్నామని, అందరూ సహకరించాలని ఆ సంస్థ డ్కెరెక్టర్ కె.రాంబాబు స్పష్టం చేశారు.

# రక్త హీనత బాధిత విద్యార్థులకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రక్త హీనత బాధిత విద్యార్థులకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు మింగించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథ రావు అన్నారు. రక్త హీనత (ఎనీమియా)తో బాధ పడుతున్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ప్రతి రోజు పాఠశాలల్లో ఉపాధ్యాయులతో కలిసి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు మింగెలా చూడాలని ప్రోగ్రాం అధికారులను ఆదేశించారు. విద్యా సంవత్సరం ముగుస్తున్న తరుణంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించడంపై ప్రోగ్రాం అధికారులతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో సోమ వారం సమీక్షించారు. ఎనీమియా ముక్త్ భారత్ ప్రోగ్రాంలో భాగంగా ప్రోగ్రాం అధికారులు గర్భిణిలు, బాలింతలకు హిమోగ్లోబిన్ పరీక్షలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో గర్భిణిలు, బాలింతలు, ఎన్ సి డి పేషంట్స్ అందరినీ తనిఖీ చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఎన్సిడి, సిడి సర్వేలో రాష్ట్రంలో నాలుగో స్థానంలో ఉన్నామని దానిని మరింత మెరుగైన స్థానానికి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో అన్ని ఆరోగ్య కార్యక్రమాలు మరింత ప్రగతి దిశగా వెళ్లాలని, గర్భిణీ స్త్రీలకు పి.యం.యం.వి.వై, ఈ-జేఎస్వై పథకాల క్రింద చెల్లింపులు జరగాలని ఆయన అన్నారు. ఆర్ సి హెచ్ పోర్టల్ లో శత శాతం డేటా ఎంట్రి కావాలని ఆయన చెప్పారు. జిల్లాలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లపై ప్రత్యేక దృష్టి సారించాలి ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఎస్.కె ప్రాజెక్టు అధికారి డా. ధవళ భాస్కరరావు, ప్రోగ్రాం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సేవలలో జర్నలిస్టులే బెస్ట్ - సమాజానికి అద్దం జర్నలిస్టులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమాజానికి నిలువెత్తు అద్దం జర్నలిస్టులేనని డిప్యూటీ మేయర్ జీవన్ శ్రీధర్ అన్నారు . మంగళవారం మధ్యాహ్నం ఎన్ఏడి,చాప్సి రెస్టారెంట్ లో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్ఏడి టూ పెందుర్తి యూనిట్ ఆధ్వర్యంలో శోభకృత్ ఉగాది సంబరాలు ఘనంగా జరిగాయి.ఉపకార ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు సౌజన్యంతో జర్నలిస్టులకు దుస్తులు, మిఠాయిల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.. ఈ సంధర్బంగా మాట్లాడుతూ స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చేస్తున్న సేవలను అభినందించారు. అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు భేషైన సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని అభినందించారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో అశోక్ ఆధ్వర్యంలోని ఎన్ఏడి టూ పెందుర్తి యూనిట్ బృందం విశేషంగా కృషి చేస్తుందని అభినందించారు. హుదూద్ కాలంలోనూ కరోనా కష్ట పరిస్థితుల్లోనూ స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు అండగా నిలిచిన తీరు ఆదర్శంగా ఉందని శ్రీధర్ రెడ్డి భావించారు. సమాజసేవలో అహర్నిశలు కృషి చేస్తుండే జర్నలిస్టులకు ఎప్పుడూ తాను అండగా ఉంటానని, అలాగే స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తారని హామీ ఇచ్చారు.

అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ మాట్లాడుతూ అందరికీ ముందుగా శోభకృత్ నామ ఉగాది శుభా కాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టులందరూ ఐక్యతతో ఉంటేనే ఏదైనా సాధించవచ్చని అన్నారు. జర్నలిస్టులకు అండగా అసోసియేషన్ ఉంటుందన్నారు సంస్థ ఆవిర్భావం సభ్యుల సంక్షేమం కోసం సంస్థ తరపున చేస్తున్న కార్యకలాపాలను వివరించారు నిరంతరం పాత్రికేయుల సంక్షేమం కోసం పరితపించే సంస్థగా వారి యోగ క్షేమాలు, కష్టనష్టాల్లోనూ పాలుపంచుకుంటూ ఎప్పుడూ వెన్నంటే పాత్రికేయలతోనే ఉంటున్న సంస్థగా ఆయన చెప్పారు ప్రతి జర్నలిస్ట్ ఆర్థికంగా ఆరోగ్యంగా ఉండాలనేది అసోసియేషన్ ముఖ్య ఉద్దేశమన్నారు.స్మార్ట్ సిటీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ స్థాపించి సుమారు 7ఏళ్ళు అవుతొందన్నారు ఈఏడేళ్లలో అసోసియేషన్ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు సభ్యుల సహాయ సహకారాలతో అసోసియేషన్ ను మరింత బలో పేతం చేయడానికి అలాగే అసో సియేషన్ తరపున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

అనంతరం సీనియర్ పాత్రికేయులు సతీష్ మాట్లాడు తూ జర్నలిస్టులందరూ ఐక్యతగా ఉంటూ అసోసియేషన్ ను అభివృద్ధి బాటలో నడిపించుకోవాలని పిలుపు నిచ్చారు.

అనంతరం డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ కు అసోసియేషన్ వ్యవస్థాపకులు బంగారు అశోక్ చేతుల మీదుగా ఆయనకి సన్మానం చేశారు. పాలిక రవి నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో అన్వేషణ నాయుడు, చక్రి ,సాక్షి రమణ,సతీష్ తదితరులు ప్రసంగించి ,తోటి పాత్రికేయ మిత్రులకు శోభాకృత్ నామ ఉగాది శుభా కాంక్షలు తెలియజేశారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఆశ వర్కర్ల స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని మంగళవారం స్థానిక పార్వతీపురం మన్యం జిల్లా వైద్య శాఖ కార్యాలయం ఎదుట ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. అనంతరం డిఎంహెచ్ఓ ఉన్నతాధికారికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళా సంఘం నాయకులు వి ఇందిరా, సిఐటియు జిల్లా అధ్యక్షులు డి.రమణరావు, జిల్లా కోశాధికారి జి.వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారానే జరగాలని పని భారాన్ని తగ్గించాలని ప్రభుత్వ సెలవులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. శానిటేషన్ కమిటీల ద్వారా నియామకాలు జరపడం ద్వారా రాజకీయ నాయకుల ప్రాబల్యం పెరిగిందని కష్టపడి పని చేసే వారిని తొలగించి వారి స్థానంలో అధికార పార్టీ అనుయాయులు నియమిస్తున్నారని ఇది చాలా దుర్మార్గమని వాపోయారు. కావున వెంటనే ఇకనైనా ప్రభుత్వం స్పందించి పని భారాన్ని తగ్గించాలని , సంబంధం లేని పనులు చేయించరాదని , ఆశ వర్కర్ల నియమకాలు ప్రభుత్వమే నిర్వహించాలని ,అక్రమ తొలగింపులు వేధింపులు ఆపాలని ,రాజకీయ జోక్యం తగ్గించాలని, విధి నిర్వహణలో మరణించిన కుటుంబాలకు ఆశా వర్కర్ల నియమకాలలో ప్రాధాన్యత కల్పించాలని, విలేజ్ హెల్త్ క్లినిక్ మరియు సచివాలయాల డ్యూటీ ఆశ వర్కర్లతో చేయించరాదని, ప్రభుత్వ సెలవులు మెడికల్ లీవ్లు వేతనంతో కూడిన మెటర్నిటీ లీవ్లు ఇవ్వాలని, 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, రికార్డులు ప్రభుత్వమే ఇవ్వాలని, 104 ఉద్యోగుల కోసం ఆశ వర్కర్లతో ఎలాంటి అదనపు ఖర్చులు చేయించరాదని, పనిచేసే ఫోన్లు ఇవ్వాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ను ఆశలుగా మార్చుకోవాలని, జిల్లా ఆస్పత్రిలో ఆశాలకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని, ఎన్.సి.డిఆర్ సర్వే మరియు కిట్లు అందించే పని ఆశలకు వర్తించనివ్వకూడదని, లందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. వీటిపై వైద్య శాఖ అధికారి స్పందిస్తూ తన పరిధిలో ఉన్న స్థానిక సమస్యలన్నీ వెంటనే పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపడతానని తెలిపారని అన్నారు.


ఈ కార్యక్రమంలో ఎం శివాని , లక్ష్మి , భాగ్యలక్ష్మి , శైలజ ,జ్యోతి, నారాయణమ్మ , ఆర్ లక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ములగ వైసీపీ సర్పంచ్, వెలగవలస కార్యకర్త కుటుంబాలను పరామర్శ




పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మండలంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు వరుస పర్యటనలు చేపట్టి పలువురు వైసీపీ నాయకుల కుటుంబాలను పరామర్శించడం జరిగింది. వివరాల్లోకి వెళ్లగా ములగ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి మడక కృష్ణవేణి అత్తగారు, వైసీపీ సీనియర్ నాయకులు మడక విశ్వనాధం మాతృమూర్తి దివంగత కీ,శే, అప్పమ్మ (93 ఏళ్ళు) ఇటీవల పరమ పదించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆసమయంలో అసెంబ్లీ సమావేశాలలో పాల్గొనడం చేత అప్పట్లో సర్పంచ్ కుటుంబాన్ని కలుసుకొనలేక ఫోన్లో పరామర్శించి మంగళవారం పార్వతీపురం చేరుకున్న ఎమ్మెల్యే మంగళవారం ఉదయాన్నే మండల ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ములగ గ్రామంలో గల సర్పంచ్ నివాసానికి చేరుకుని వారి కుటుంబాన్ని పరామర్శించి అప్పమ్మ అకాల మరణానికి చింతిస్తూ తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.అనంతరం ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి వెలగవలస పంచాయతీ చేరుకుని ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న వైసీపీ నాయకులు వెంకయ్యను వారి నివాసం వద్ద పరామర్శించి జరిగిన ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రస్తుత ఆరోగ్య పరిస్థిపై ఆరా తీసి జాగ్రత్తగా ఉండమని చెప్పి, ఏమీ కాదు అని ధైర్యంగా ఉండాలని తాము అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చి బరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, వైస్ ఎంపీపీ సిద్ధ జగన్నాథ రావు, వైసీపీ సీనియర్ నాయకులు బలగ నాగేశ్వరరావు, భీమవరం కృష్ణమూర్తి, వెంపలి గురు రాజు, ఎంపీటీసీ బంకూరు రవి కుమార్, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు వెంట పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా ప్రారంభమైన నూకాంబిక అమ్మవారి కొత్తమావాస్య ఉత్సవాలు





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజలఇలవేల్పు ప్రముఖ పుణ్యక్షేత్రం అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి కొత్త అమావాస్య ఉత్సవం మంగళవారం అత్యంత ఘనంగా ప్రారంభమైంది. అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరణ చేసి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అందంగా తీర్చిదిద్దారు. వైసీపీ యువ నాయకులు దాడి జీయవీర్, ఆలయ సహాయ కమిషనర్ ఎస్ చంద్రశేఖర్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు., అమ్మవారిని డీఎస్పీ మళ్ల మహేష్, సిఐలు రవికుమార్, శ్రీనివాసరావు వర్షం కురుస్తున్నప్పటికీ అదిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దేవదాయ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు.

## విద్యార్థులకు మెరుగైన అవకాశాలకు ఒప్పందం


ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ప్రతినిధులు

గుంటూరు, (విశాఖ సమాచారమ్): స్థానిక అమరావతి రోడ్డు హిందూ కాలేజీ ఆఫ్ మేనేజిమెంట్ కళాశాల, విశాఖపట్నంలోని మెస్సర్స్ రెన్యూవబుల్ ఎనర్జీ పవర్ ప్రైవేట్ లిమిటెడ్‌తో సోమవారం ఒప్పందం చేసుకుంది. ఎంబీఏ హాస్పిటల్ మేఏనేజిమెంట్ విద్యార్థులకు మెరుగైన ఇంటర్న్‌షిప్ అవకాశాల కోసం దీనిని కుదుర్చుకున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్వీ రమణ చెప్పారు. పునత్పాదక శక్తిని ఉపయోగిస్తున్న కార్పొరేట్ ఆసుపత్రుల నుంచి ఎంబీఏ హాస్పిటల్ మేనేజిమెంట్ విద్యార్థులు ఈ శక్తిని వినియోగించడంలో లోటుపాట్లు వినియోగదారుని సంతృప్తి తదితర విషయాలపై ఇంటర్న్‌షిప్ చేసేందుకు వీలు కలుగుతుందన్నారు. మెస్సర్స్ రెన్యూవబుల్ ఎనర్జీ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున మార్కెటింగ్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రరావు సూరంపూడి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్వీ రమణ ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఓడి చక్రవర్తి, సహాయాచార్యులు డి.కళ్యాణి, సి.హెచ్.వైష్ణవి, ఎ.బాజీబాబు, వి.అభిలాష్, బి.అనిత, ఎన్.మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలి



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని గిరిజనులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవితాన్ని గడపాలని మానవ హక్కుల మిషన్ ఉత్తరాంధ్ర డివిజన్ అధ్యక్షుడు డి టి వి ఎన్ స్వామి అన్నారు. మానవహక్కుల మిషన్ జిల్లా అధ్యక్షుడు సల్లంగి సూర్యనారాయణ ఆధ్వర్యంలో లంబసింగి ప్రభుత్వ పాఠశాల వద్ద ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ శాంతి కుమారి, ఎంపీటీసీ సభ్యురాలు రావుల నాగమణిలు ముఖ్య అతిథులుగా హాజరవగా స్థానిక పీహెచ్సీ వైద్యాధికారిని పి మారెమ్మ, మానవ హక్కుల మిషన్ ఆధ్వర్యంలో విచ్చేసిన వైద్య బృందం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండె సంబంధిత రుగ్మతలకు అదే విధంగా సాధారణ రుగ్మతలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు సరఫరా చేశారు. తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొర్ర రఘునాథ్, వైకాపా నాయకుడు నూకరాజు, మానవ హక్కుల మిషన్ బృందం సభ్యులు సత్యనారాయణ, ముత్యాలమ్మ, రమణమ్మ, సూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రాగి జావ పంపిణీ ప్రారంభం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థులకు రాగి జావ పంపిణీ ప్రారంభం అయింది. రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి మంగళ వారం ముఖ్య మంత్రి క్యాంప్ కార్యాలయం నుండి ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో ప్రసారం చేశారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ లో విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో 1,298 ప్రాథమిక పాఠశాలల్లో గల 33,699 మంది విద్యార్థులు, 95 ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో గల 8,134 మంది విద్యార్థులు, 102 ఉన్నత పాఠశాలల్లో గల 29,446 మంది విద్యార్థులు, వెరసి 1,495 పాఠశాలలో గల 71,279 మంది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. 20 గ్రాముల రాగి పిండి, 10 గ్రాముల బెల్లం, 150 మిల్లీ లీటర్ల నీటితో చేసిన రాగి జావలో అవసరమగు ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, శక్తి అందుతుంది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ రాగి జావ చక్కని పోషక ఆహారం అన్నారు. విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలని తద్వారా ఆరోగ్యంగా ఉండి చదువుపై దృష్టి సారించగలరని పేర్కొన్నారు. ఆరోగ్యం మహా భాగ్యం అని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని ఆయన స్పష్టం చేశారు. మంచి ఆహారాన్ని తీసుకోవాలి, మంచి వ్యాయామాన్ని చేయాలి, ఆరోగ్యంగా ఉండాలని ఉద్బోధించారు. పరీక్షల సమయంలో మంచి ఆహారం మరింత ప్రాదాన్యత కలిగి ఉందని పేర్కొంటూ విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదువుకుంటూ ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, అవకాశాలు అందిపుచ్చుకోవాలని తల్లిదండ్రుల కలలు నిజం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎస్.డి.వి.రమణ, ఉప విద్యా శాఖ అధికారి పి. బ్రహ్మాజీ రావు, విద్యాశాఖ అధికారులు, ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శోభకృతునామ ఉగాది శుభాకాంక్షలు



**విజయనగరం:** ఈ ఏడాది అంతా జిల్లా ప్రజలు సుఖఃసంతోషాలతో ఉండాలని, జిల్లా కలెక్టర్ ఎ.సూర్య కుమారి ఆకాంక్షించారు. శోభకృతు నామ ఉగాది సందర్భంగా ఆమె జిల్లా ప్రజలకు ఒక ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది కూడా ప్రకృతి అనుకూలించి, పంటలు బాగా పండాలని, ఆయురారోగ్యాలు సిద్ధించాలని, జిల్లా అభివృద్ధి పథాన పయనించాలని కోరారు. ఎటువంటి ఆపదలు రాకుండా, ఈ ఏడాది పొడవునా విజయం, అదృష్టం ప్రజల వెంటే ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్ధులు పరీక్షల్లో మంచి విజయాలను, జిల్లా క్రీడాకారులు పోటీల్లో ఘనవిజయాలను సాధించి, మన జిల్లాకు గొప్ప పేరుప్రతిష్టలు తీసుకురావాలన్నారు. రెట్టించిన ఉత్తేజంతో, సరికొత్త ఆశలతో, కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టాలని కలెక్టర్ సూర్యకుమారి పిలుపునిచ్చారు.

## శ్రీ వేంకటేశాయ నమః

ఏ విధమైన ప్రతిఫలాపేక్ష లేకుండా సకలజనుల హితమే ధ్యేయంగా గత 55 సంవత్సరాలుగా Freelance journalist గానూ, జ్యోతిష, ముహూర్తములకు సంబంధించిన సలహాదారుడిగానూ జీవితాన్ని కొనసాగిస్తున్న నేను అనేక విచిత్ర సంఘటనలనెదుర్కొన్నాను. తన పేరిట ప్లాటు ఉన్నదనీ, తన జన్మ నక్షత్రానికి తగిన గృహారంభ సుముహూర్తం కావాలనీ ఒక మహాతల్లి అడిగింది. తన భర్త నక్షత్రం కావాలంటే 'అవసరంలేదు. ప్లాటు నా పేరిట ఉంది కదా' అంటున్నది. "నావల్ల కాదు తల్లీ. మరో అయ్యగారిని చూసుకో"అని దండం పెట్టి పంపించేశాను.

సంకల్పం చెప్పేప్పుడు "ధర్మపత్నీ సమేతస్య" అని కాకుండా "పతీ సమేతస్య" అని చదవమని ఆదేశిస్తారేమో ఇలాంటి మహాతల్లులు అని అనుమానం కలుగుతూ ఉంది.

మా ప్రక్కింట్లో శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాన్నాచరించుకుంటుంటే వెళ్లాము. వ్రతం తంతుని నిర్వహించే బ్రాహ్మడు ఎంచక్కా బనియనూ, ఫుల్ షర్టూ, లుంగీ ధరించి ఉన్నాడు. "అయ్యా! తమరు ఆ బనియనూ, షర్టూ తీసేస్తే బాగుంటుంది కదా" అన్నాను వినయంగా, మర్యాదగా. "తీయాల్సిన అవసరం లేదు"అని పరుషపదజాలాన్నీ వాడాడు.

నైమిత్తిక తిథులలో పూజ చేసేటప్పుడు భార్య భర్త ప్రక్కన కూర్చుంటుంది.

వస్త్రధారణా నియమం చెప్పుకోవాలంటే ప్రధానంగా ఆడపిల్ల అయితే లంగా వోణీ వేసుకుంటుంది. వివాహిత ఐతే చీరెకట్టుకుంటుంది.

పురుషులకు సంబంధించి వేదం ఒక మాట చెప్పింది 'వికచ్ఛః అనుత్తరీయశ్చ, నగ్నశ్చావస్త్ర ఏవచ' అని. గోచీ పోయకుండా కేవలం బట్టనుచుట్టు తిప్పికట్టడమంటే దిగంబరత్వమే అవుతుంది. బట్ట గోచీ పోయాలి. వెనక్కితీసి కుచ్చిళ్ళు పోసి గోచీ వెనక్కి దోపుకోవాలి. దానిని 'కచ్ఛము' అంటారు.'వికచ్ఛః' గోచీ పెట్టుకోలేదు. 'అనుత్తరీయశ్చ' పైన ఉత్తరీయం లేదు. అంటే ఉత్తరీయం ఒక్కటే ఉండాలి పురుషుడికి. చొక్కా, బనీను వంటివేవీ ఉండకూడదు పూజ చేసేప్పుడైనా,గుడికి వెళ్లినా.

కళ్యాణం చేసుకోవడానికి వెళ్తే ఎవరో వచ్చి చిన్నపిల్లలకి చెప్పినట్లు చొక్కా విప్పండి, బనియను విప్పండి అని చెప్పక్కరలేదు. మనంతట మనమే తీసి కూర్చోవాలి. ఎందుకంటే భగవంతుని యొక్క అనుగ్రహాన్ని అపేక్షిస్తున్నావు. నీ గుండెలలో ఏ పరమాత్మ ఉన్నాడో వాడే ఎదురుగుండా ఉన్నాడు. వాడువీడికీ, వీడువాడికీ కనపడాలి.

ఎడమభుజం మీద ఉత్తరీయం ఉంటే వాడు భార్యా సహితుడు, మంగళప్రదుడు అని గుర్తు. కుడి భుజంమీద ఉత్తరీయం వేసుకుంటే విధురుడు భార్య చనిపోయింది అమంగళకరుడు అని అర్థం..(భర్త చనిపోయిన స్త్రీని "విధవ"అన్నట్లుగానే భార్య చనిపోయిన పురుషుణ్ణి "విధురుడు" అంటారు) యజ్ఞయాగాది క్రతువులకు విధవకు అర్హత లేదు. విధురుడూ పనికిరాడు. అసలు ఉత్తరీయం వేసుకోకపోతే పూజకు అర్హుడు కాదు.

విధురులకూ, విధవలకూ కూడా ఈమధ్యకాలంలో బాగానే వివాహాలు జరుగుతున్నాయి. అలా వాళ్లకు మళ్లీ సమాజంలో మంచి స్థానం లభిస్తున్నది. పూజలకూ, వ్రతాలకూ అర్హత లభిస్తున్నది. "తోడూ-నీడా" పేరుతో ఒక సంస్థ ఒంటరి మహిళలకూ, పురుషులకూ "తోడు"ను చూపిస్తూ వ్యవహరిస్తుండడం ఎంతైనా అభినందనీయం. పిహెచ్డీ చేసిన, ధనవంతులైన మగపిల్లలే "పెళ్లి కాని ప్రసాదులు"గా కునారిల్లిపోతున్న ఈ కలికాలంలో ఈ సంస్థ విధురుల వివాహాలు చేయడం ఆశ్చర్యకరమే కదా !

'అనుత్తరీయశ్చ, నగ్నశ్చ' వాడు బట్టలు లేకుండా పూజ చేశాడని అర్థం. 'అవస్త్రఏవచ' మళ్ళీ నొక్కి చెప్పింది వేదం. వాడు నగ్నంగా ఉన్నాడు. 'నగ్నము' అన్నమాటకు అర్థం 'దిక్కులు కప్పనివాడై ఉన్నాడు' అని. ఒక చుట్టుచుట్టి కడితే పూజకు పనికిరారు. గోచీపోసి కట్టే కూర్చోవాలి.

కనుకనే వేదం చదువుకున్న పెద్దలు వాళ్ళు భోజనం చేస్తుంటే 'కనీసం అంగవస్త్రం' అంటారు. చిన్న గుడ్డ అయినా సరే గోచీ పోసుకుని కూర్చుని భోజనం చేస్తారు తప్ప అసలు వికచ్ఛంగా భోజనం చేయరు. వికచ్ఛంగా పూజదగ్గరికీ వెళ్ళరు.

కట్టుకునే ఆ పంచెకీ, ఉత్తరీయానికీ అంచులు ఉండాలి. 'అంచులేని బట్టకట్టాడు' అంటే అమంగళప్రదుడు అని అర్థం. అంచుఉన్నబట్ట గోచీ పోసుకుని కట్టుకుని ఉత్తరీయం వేసుకుని ఉంటే పరమ మంగళప్రదుడు. శౌచంతో ఉన్నాడని అర్థం. పూజ దగ్గరికి వెళితే లాల్చీ, బనియను కూడా పనికిరావు. తీసేసి ఉత్తరీయం కప్పుకుని గోచీపోసి పంచెకట్టుకుని కూర్చుని పూజచేయాలి. "గోచీ ఎంత బాగా పోయాలి? అంచు ఎంత బాగా మడత పెట్టాలి?" అనే విషయాలతో సంబంధం లేదు. ఒక అంచు తీసి నీకు వచ్చినట్లు దోపుకుంటే చాలు కచ్ఛ ఉన్నట్లే.

పురుషుడికి పూజ చేసేటప్పుడు వస్త్రధారణయందు అటువంటి నియమము ఉన్నది. పూజకోసం ఎప్పుడూ గోచీపోసి పంచె కట్టుకుని ఉత్తరీయం వేసుకుని పురుషుడు సిద్ధపడక తప్పదుగాక తప్పదు.

## ఉగాది పచ్చడి..... ఆధ్యాత్మిక ప్రాముఖ్యత



జీవితం యొక్క అసలు అర్థాన్ని తెలియజెప్పేది ఉగాది పచ్చడి. షడ్రుచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితం ఎలా సాగుతుంది, దానిని మనం ఎలా స్వీకరించాలి, ఎలా ముందుకు సాగాలనేది విడమరిచి చెబుతుంది. జీవితంలో అన్ని రకాల అనుభవాలు ఉంటాయి, వాటిని ఎలా స్వీకరించాలో ఉగాది పచ్చడి చెబుతుంది. తీపి, పులుపు, కారం, ఉప్పు, వగరు, చేదు అనే ఆరు రుచులు కలిగిన ఉగాది పచ్చడి చాలా ప్రత్యేకమైనది. కొత్త సంవత్సరంలో ఎదురయ్యే కష్టసుఖాలను సంయమనంతో ఎదుర్కోవాలని ఉగాది పచ్చడి చెబుతుంది. ఉగాది

ఉగాది పచ్చడి ప్రాముఖ్యత: ఉగాది పచ్చడి రుచి తీపి, పులుపు, ఉప్పు, చేదు, కారం, వగరు రుచులతో ఉంటుంది. బెల్లంలోని తీపి జీవితంలోని మంచి అనుభవాలను సూచిస్తుంది. పచ్చి మామిడి పండ్ల నుండి వచ్చే పులుపు జీవితంలోని ఆశ్చర్యకర ఘటనలను సూచిస్తుంది. వేప చేదు జీవితంలోని చేదు అనుభవాలను, కష్టాలను సూచిస్తుంది. కారం సమస్యలను, వగరు ఇబ్బందులు, ఎదురు దెబ్బలను సూచిస్తుంది. ఉప్పు భవిష్యత్తు యొక్క భయంకరమైన అంచనాలను ప్రదర్శిస్తుంది. బెల్లం - తీపి - ఆనందానికి సంకేతం ఉప్పు - జీవితంలో ఉత్సాహం, అనుభవాలకు సంకేతం వేప పువ్వు - చేదు - బాధకలిగించే అనుభవాలు పచ్చి మామిడి ముక్కలు, చింతపండు - పులుపు - నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులు, కొత్త సవాళ్లు మిరపపొడి - కారం - సహనం కోల్పోయేటట్టు చేసే పరిస్థితులు ఋతు మార్పు కారణంగా వచ్చే వాత, కఫ, పిత్త దోషాలను హరించే ఔషధంగా ఉగాది పచ్చడికి పేరుంది. ఉగాది పచ్చడిని శాస్త్రీయంగా తయారు చేస్తే దాని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఉగాది రోజు ఉగాది పచ్చడి తినడం మిస్ చేయకండి,ఇందులో బోలెడు ప్రయోజనాలున్నాయి.. ఉగాది రోజు ఉగాది పచ్చడి తినడం మిస్ చేయకండి,ఇందులో బోలెడు ప్రయోజనాలున్నాయి.. మన తెలుగు వారి పండగలు అనగానే గుర్తొచ్చేవి రకరకాల వంటకాలు. ముఖ్యంగా తెలుగు నూతన సంవత్సరం అనగానే ఉగాది పచ్చడితో పాటు బొబ్బట్లు, పులిహోర, దద్ధ్యోజనం ఇంకా చాలా గుర్తుకొస్తాయి. ఉగాది రోజు స్పెషల్ చేసుకునే ఆ వంటకాలేమిటో చూద్దాం ఉగాది పచ్చడి పూర్ణం బూరెలు బొబ్బట్లు పులిహోర దద్ధ్యోజనం చక్కెర పొంగలి రవ్వ కేసరి పాల తాళికలు మేడు వడ.

## ఈ పద్ధతులతో సంపద సృష్టించొచ్చు



చాణక్యుడు గొప్ప రాజనీతిజ్ఞుడు, గొప్ప వ్యూహకర్త. ఆయన మనిషి జీవితం గురించి ఎన్నో విషయాలు చెప్పాడు. తన బోధనల సమాహారమే చాణక్య నీతి. ఆయన చెప్పిన ఎన్నో సూచనలు, సలహాలు పాటించి జీవితంలో విజయం సాధించవచ్చు. అవి ఇప్పటికీ ఎప్పటికీ ఆచరణీయమే. చాణక్య నీతిలో అనేక విషయాల గురించి చెప్పాడు ఆచార్యుడు.

మనిషి జీవితానికి సంపదకు మధ్య ఉన్న అనుబంధం గురించి చాణక్యుడు ప్రత్యేకంగా చెప్పాడు. డబ్బు సంపాదించడానికి, సంపద సృష్టించడానికి చాణక్యుడు అనేక మార్గాలు చెప్పాడు. కొన్ని పద్ధతులు పాటించడం ద్వారా సంపద సృష్టించవచ్చని సూచించాడు. చాణక్యుడు చెప్పిన ఆ పద్ధతులు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

లక్ష్యంపై గురి పెట్టాలి: ఎక్కువ డబ్బు సంపాదించాలన్న తపన మీకు ఉంటే దానిపైనే మీ దృష్టినంతా కేంద్రీకరించాలి. మంచి సంపాదన సామర్థ్యం ఉన్న వ్యక్తిని రోల్ మోడల్ గా తీసుకోవాలి. డబ్బు సంపాదించడానికి, దానిపై మీ దృష్టిని అంతరాయం లేకుండా ఉంచడానికి ధర్మబద్ధమైన మార్గాలను అవలంభించాలి. వ్యాపారంలో, వృత్తిలోనైనా అనైతికంగా, అక్రమంగా వచ్చిన డబ్బు ఎక్కువ కాలం నిలవదు. దానికి విలువ కూడా ఉండదు. కాబట్టి ఒకరిని మోసం చేసి డబ్బు సంపాదించకూడదు. కష్టాన్ని, వ్యూహాలను నమ్ముకుని ముందుకు సాగాలి. అవకాశాలు అన్వేషిస్తూ, రిస్క్ లు తీసుకునే ఆలోచనతో ఉంటే సంపద సృష్టి జరగుతుంది.

**ఉపాధి అవకాశాలున్న చోట ఉండాలి:** వైద్య సదుపాయం, వ్యాపారులు, బ్రాహ్మణులు, సైనికులు, నదులు, ఉద్యోగావకాశాలు ఉన్న ప్రాంతాల్లో నివసించాలి. చేతినిండా పని ఉంటేనే పని చేస్తాం. లేకపోతే ఖాళీగా కూర్చోవాల్సి వస్తుంది. అలాగే అన్ని రకాల అవసరాలు తీరే ప్రాంతంలో ఉంటే ఎక్కువ మొత్తం ప్రయాణ ఖర్చులు లేకుండా మీ అవసరాలు తీరిపోతాయి. జీవన వ్యయం తక్కువగా ఉన్న చోట నివసించడం ఉత్తమం. దాని వల్ల రోజువారీ ఖర్చులు తక్కువగా ఉండటంతో పాటు ఇతరుల డాపుదర్పం చూసి మనం కూడా వారిలా బట్టలు వేసుకోవాలన్నా కోరిక కలగకుండా ఉంటుంది. పెట్టుబడి పెట్టాలి: డబ్బు దాచుకుంటే దాని విలువ పడిపోతుంది తప్ప పెరగదు. డబ్బు విలువ పెరగాలంటే దానిని పెట్టుబడి పెట్టాలి. పెట్టుబడి పెట్టినప్పుడే మీ డబ్బు.. డబ్బును సంపాదిస్తుంది, సంపద సృష్టిస్తుంది. మీకు వచ్చే కొంత మొత్తం అయినా.. దానిని పెట్టుబడిగా మార్చాలి.

కష్టసమయం కోసం పొదుపు చేయాలి: అన్ని రోజులు మనవి కావు. రోజులన్నీ సాఫీగా సాగుతున్నాయంటే ముందు ముందు సమస్యలు వస్తాయని గుర్తుంచుకోవాలి. జీవితం ఎప్పుడూ గీతలా సాగదు. రోలర్ కోస్టర్ లా ఎత్తుపల్లాలు ఉంటాయి. పరిస్థితులన్నీ అనుకూలంగా ఉన్నప్పుడు కష్టాలు వస్తే ఎలా మెలగాలో ఆలోచించుకోవాలి. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి.

## ఉగాది రోజు ఇల్లు కలకలలాడాలంటే ఇలా చేయండి

పండగ అనగానే ఇంటి గుమ్మాలకు ఆకుపచ్చని మామిడాకుల తోరణాలు, పూలతో అలంకరించిన ఇంటి పరిసరాలు, రంగురంగుల ముగ్గులతో లోగిళ్లు ఇలా పండగ అనగానే ఇవన్నీ మదిలో మెదులుతుంటాయి.ఉగాది పండగకు కూడా తెలుగు వారి ఇళ్లన్నీ ప్రత్యేక శోభను సంతరించుకుంటాయి. తెలుగు నూతన సంవత్సరాన్ని ఇలా ఆనందంగా, సంతోషంగా ఆహ్వానిస్తే ఆ ఏడాదంతా సుఖసంతోషాలతో ఉంటుందని విశ్వాసం. అయితే ఈ శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాదికి మీ ఇంటిని ఇలా అలంకరించుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.

**రంగవల్లులు:** శుభకార్యం ఏదైనా, అది పండగ అయినా ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు వేస్తే ఆ ఇంటికి వచ్చే పండగ శోభ వేరేలా ఉంటుంది. చక్కగా తీర్చిదిద్దిన రంగవల్లులు మంచి పాజిటివ్ వైబ్ ను అందిస్తాయి. ముగ్గు వేసి అందులో రంగులు నింపిస్తే వాకిలి నుండే పండగ ప్రారంభమవుతుంది.

**తోరణాలు:** పండగ రోజు తెల్లవారుజామునే నిద్ర లేచి తలస్నానం చేయాలి. కొత్త బట్టలు వేసుకోవాలి. ఇంటి దర్వాజాలు అన్నింటికి పచ్చని మామిడి ఆకులను తోరణాలుగా కట్టాలి. అలాగే గుమ్మం వద్ద అరటి చెట్టు కాండాలను కూడా పెట్టుకుంటే పండగ శోభ ఉట్టిపడుతుంది.

పచ్చని ఆకులతో ఇంటికి ప్రకృతి అందం సంతరించుకుంటుంది. వీటితో పాటు ఫ్లోరసెంట్ లైట్లతోనూ ఇంటి గుమ్మాలను అలంకరించుకోవచ్చు. వీటి వల్ల ఇల్లు మరింత అందంగా కనిపిస్తుంది.

**పూజాగది:** పండగ అంటే ఇంటి గుమ్మాలను పచ్చని తోరణాలతో ఎలా అలంకరిస్తామో పూజాగదిని కూడా ప్రత్యేకంగా అలంకరించుకోవాలి. ఉగాది రోజున కూడా పూజాగదిని ప్రత్యేకంగా అలంకరించి దేవతా చిత్రాలను కడిగి అలంకరించుకోవాలి.

దేవుడి ఫొటోలు, విగ్రహాలను కడిగి కుంకు, పసుపు, గంధం, పూలతో అలంకరించాలి. పూజా గది గుమ్మానికి మామిడాకులు, పూలదండలు కట్టుకోవాలి. చిన్న చిన్న లైట్లతో అందంగా అలంకరించుకుంటే పూజాగది కొత్త శోభ సంతరించుకుంటుంది. మామూలుగా ఎవరి పూజాగదిలో అయినా ఇత్తడి సామాగ్రి ఉపయోగిస్తుంటారు. పండగ రోజున మీకు వీలుంటే ఇత్తడికి బదులు వెండి, రాగి పాత్రలు కొనడం మంచిది. ఇక పూజా సామాగ్రి రాగి, చెక్కతో తయారు చేసిన పాత్రలు కూడా బాగుంటాయి.

**పూలతో అలంకరణ:** అలంకరణతో పాటు ఆహ్లాదం కోసం ఇంట్లో చెట్లు పెంచుకుంటాం. ఈ పండగ రోజు మీ ఇంట్లో ప్లాస్టిక్ ఫ్లవర్ వేజులు ఉంటే వాటిని తొలగించి, వాటి స్థానంలో పచ్చని మొక్కలను నాటుకోండి. వీటి వల్ల అలంకరణతో పాటు ఆహ్లాదంగా కూడా ఉంటుంది.

చామంతి, బంతి వంటి పూల మొక్కలు, బ్లష్ ఫ్లవర్స్ పెంచుకుంటే చాలా అందంగా ఉంటుంది. ఇంటి ముందు పెద్ద గంగాళం ఉంచి అందులో నీళ్ల పోసి పూలతో అలంకరించుకుంటే అందంగా ఉంటుంది.

## బడ్జెట్ ఆపొద్దు: ప్రధానికి కేజ్రీవాల్ లేఖ

దిల్లీ: దిల్లీలోని ఆప్ ప్రభుత్వం, కేంద్రం మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఈసారి దిల్లీ బడ్జెట్ రెండు వర్గాల మధ్య తాజా ప్రతిష్టంభనకు కారణమైంది. దీనిపై ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని నరేంద్రమోదీకి లేఖ రాశారు. బడ్జెట్‌ను ఆపొద్దని అందులో కోరారు.

'75ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రలో ఇలా ఒక రాష్ట్రస్థాయి బడ్జెట్‌ను ఆపడం ఇదే మొదటిసారి. మీరెందుకు దిల్లీ ప్రజల పట్ల ఆగ్రహంతో ఉన్నారు. బడ్జెట్‌ను అడ్డుకోవద్దని దిల్లీ ప్రజలు రెండుచేతులు జోడించి కోరుతున్నారు' అని ఆ లేఖలో పేర్కొన్నారు. మంగళవారం దిల్లీ అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టడం లేదని నిన్న కేజ్రీవాల్ వెల్లడించారు. అందుకు కేంద్రప్రభుత్వ వైఖరే కారణమని విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే తాజా లేఖను రాశారు.

ప్రస్తుతం దిల్లీ బడ్జెట్ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా వద్ద నిలిచిపోయింది. ఆప్ ప్రభుత్వం ప్రకటనలపై చేసిన ఖర్చు, దిల్లీలో ఆయుష్మాన్ భారత్ అమలు చేయకపోవడం, దేశ రాజధాని నగరంలో అభివృద్ధి పనుల కోసం కేటాయించిన నిధులు తక్కువగా ఉండడం.. వంటి పలు అంశాలపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని కోరామని కేంద్ర హోం శాఖ వెల్లడించింది. వీటికి సమాధానం ఇస్తూ.. బడ్జెట్ ప్రతులను మళ్లీ పంపాలని కోరినట్లు చెప్పింది. నాలుగురోజులుగా సమాధానాల కోసం ఎదురుచూస్తున్నట్లు వెల్లడించింది. కేంద్రం వద్ద బడ్జెట్ నిలిచిపోయిందని, మంగళవారం దానిని ప్రవేశపెట్టడం లేదని, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఉండవని కేజ్రీవాల్ ప్రకటించారు. దాంతో కేంద్రం నుంచి ఈ స్పందన వచ్చింది. ఇదిలా ఉంటే.. కేంద్రం లెవనెత్తిన ప్రశ్నలు అసంబద్ధమైనవని, తమను ఇబ్బంది పెట్టేందుకే ఈ విధంగా వ్యవహరిస్తున్నారని దిల్లీ ఆర్థిక మంత్రి కైలాశ్ గహ్లోత్ ఆరోపిస్తున్నారు.

# ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిన దేశం

ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిన దేశం మనోహర్ పారికర్ గోవా ముఖ్యమంత్రి

**అది గోవా పనాజీ ప్రాంతం...**

ఒక యాభై సంవత్సరాల వయస్సు వ్యక్తి ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర హెల్మెట్ పెట్టుకొని స్కూటర్ పై గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురు చూస్తున్నాడు. ఇంతలో వెనక నుంచి 25 సంవత్సరాల యువకుడు కారుతో పదే పదే హారన్ కొడుతున్నాడు పక్కకు తప్పుకో అని .స్కూటర్ పైనున్న వ్యక్తి అదేం పట్టించుకోవట్లేదు. వెంటనే కారులోని యువకుడు కిందకి దిగి నేనెవరినో తెలుసా నీకు ఈ ప్రాంత DSP కొడుకుని నాకే దారి ఇవ్వవా అని ఆ వ్యక్తితో వాదులాటకు దిగాడు. వెంటనే ఆ వ్యక్తి సున్నితంగా నవ్వుతూ బాబూ...నువ్వు DSP కొడుకు వైతే నేను ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిని అని బదులిచ్చాడు...ఆ వ్యక్తి ఎవరో కాదు.....అప్పటి గోవా ముఖ్యమంత్రి ,నిన్నటి వరకు దేశ రక్షణ మంత్రి,మళ్ళీ ఇప్పుడు ముఖ్యమంత్రి.

మనోహర్ పారికర్ గారు రక్షణ శాఖా మంత్రి కాక ముందు వరకు మన భారత రక్షణ దళాలకు ప్రత్యేక పరిస్తితులలొ వాడే ప్రత్యేక మైన shoes ను ఒక్కొక్క జత షూ 25,000 రూపాయల చొప్పున ఇజ్రాయిల్ నుండి దిగుమతి చేసుకునేవారు ...మనోహర్ పారికర్ గారు రక్షణశాక భాద్యతలు స్వీకరించిన తరువాత ప్రతి అంశాన్ని క్షుణంగా పరిశీలిస్తున్న పారికర్ గారు shoesను 25,000 రూపాయలకు కొనుగొలు చేయడం చూసి, వాటిని దిగుమతి చేసుకొవడానికి బదులు భారత్ లొనే తయారుచేయించాలని భావించారు

అయన ఈ shoes గురించి వాకబు చేయడంతొ బిత్తరపొయే అంశాలు వెలుగులొకి వచ్చాయి ...అ shoesను తయారు చేస్తుంది భారత్ లొని రాజస్థాన్ లొనే...అవి ఇక్కడే తయారై ఇక్కడి నుండి ఇజ్రయిల్ వెళ్ళి మరలా అక్కడి నుండి మనం వాటిని అధిక ధరలకు కొనుగొలు చేస్తున్నామని తెలియడంతొ ఆశ్చర్యపొయిన పారికర్ గారు, వెంటనే ఆ కంపెనీ తొ కుదుర్చుకు రమ్మని రక్షణశాఖాధికరులను ఆదేశించారు.

అయితే సమయానికి డబ్బులు చెల్లించరని, బిల్లులు త్వరగ పాస్ కావని భారత రక్షణశాఖ తొ వొప్పందానికి అ కపెనీ యాజమాన్యం అంగీకరించకపొవడంతొ, మనొహర్ పారికర్ గారు స్వయంగా తనే యాజమాన్యాన్ని కలుసుకుని డబ్బు చెల్లింపులలొ ఒక్క రొజు ఆలస్యమైనా తనకు ఫొను చేయమని తన వ్యక్తిగత ఫొన్ నంబర్ యిచ్చి ఒక్కొక్క జత షూస్ 2200 లకు అందించేలా వొప్పందం కుదుర్చుకున్నారు ....మనం ఇజ్రాయిల్ నుండి 25,000 కు దిగుమతి చేసుకుంటున్న షూస్ ను కేవలం 2200 కే అందించడానికి కంపెనీ యాజమాన్యం అంగీకరించింది..

మనొహర్ పారికర్ గారి పనితనం ఏలా ఉంటుందొ చెప్పడనికి ఇదొక ఉదాహరణ

దేశంలోనే భూతద్దం పెట్టి నా దొరకరు ఇలాంటి common life ఉన్న ముఖ్యమంత్రి..చిన్న చిన్న సర్పంచ్, MPTC పదవులు ఉన్నా పెద్ద పెద్ద బిల్డప్( షోపుటప్ లు) లు ఇచ్చే ఈ కాలంలో ....ఒక వ్యక్తి కొరకు రాష్ట్రం, కెంద్రం డిమాండ్ చేయటం చూస్తుంటె ఆయన నిజాయితీ ఏ పాటిదొ అర్థమౌతుంది. ఆయనే మనోహర్ పారికర్ అదే నిజాయితికి గల వ్యక్తికి ఉన్న గుర్తింపు.

**మనోహర్‌పారికర్**

మనొహర్ పారికర్ రక్షణ మంత్రిగా రాజీనామా చేయడం అనేది జీర్ణించుకొవడానికి చాలా కష్టంగా ఉంది. అసలు ఊహించని పరిణామం. నా జీవితంలొ ఇంత గొప్ప రక్షణ మంత్రిని ఇంతవరకు చూడలేదు. ఇంత వరకు పనిచేసిన డిఫెన్స్ మినిస్టర్లలొ పారికర్ గారు ఎవరెస్టు లాంటివారు. కేవలం రెండు సంవత్సరాలలొ అనేక మార్పులు, సంస్కరణలు తీసుకువచ్చారు. నిజంగా ఈ వార్త తట్టుకొవడం చాలా కష్టమే...

**గోవా ముఖ్యమంత్రి మనోహరు పారికర్ వ్యక్తిత్వం.**

ఒక సామాన్య ముఖ్య మంత్రి.

అసెంబ్లీ కి స్కూటర్ మీద వెళతారు.

ప్రొటోకాల్ ఉండదు.

పోలీస్ కేసలలో జోక్యం ఉండదు.

ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి ని కేంద్ర ప్రభుత్వం మంత్రి పదవి ఇచ్చి రమ్మంది.

ఒక ముఖ్య మంత్రి తమ రాష్ట్రం నుండి కేంద్ర మంత్రిగా వెళ తున్నారంటే సంతోషించే వారే కదా ప్రజలు.

ఆయన్ని గోవా ముఖ్యమంతి పదవికి రాజీనామా చేసి కేంద్ర రక్షణ మంత్రి బాధ్యతలు స్వీకరించమని కోరినపుడు యావత్ గోవా కంట తడి పెట్టింది.

రాజకీయ నాయకులు అంటేనే అసహ్యం జుగుప్స ఉన్న ఈ రోజుల్లో తమ నాయకుడు తమని వదిలి కేంద్రానికి వెళుతున్నారంటే ప్రజలు కన్నీరు పెట్టారంటే ఆయన ఎంత పెద్ద నాయకుడో ఇట్టే చెప్పొచ్చు.

ట్రాఫిక్ జాం ఐతే కార్ దిగేసి స్కూటర్ పై ఉన్న వాడిని లిఫ్ట్ అడిగేస్తాడు. బడ్డీ కొట్టు లో టీ తాగేస్తాడు. ఫుట్ పాత్ పై ఉన్న బజ్జీలు తింటాడు. అదేమిటి అని అడిగితే మన పాలన గురించి బడ్డీ కొట్టు లో తెలిసినంత మరెక్కడా తెలీదు అని చిరునవ్వుతో సమాధానం ఇస్తాడు.

గోవా ముఖ్య మంత్రిగా ఒక కాన్ఫరెన్స్ కి హాజరు కావాల్సి ఉంది కార్ ఆగింది ఒక వ్యక్తి దిగి ఒక చేత్తో బాగ్ మరో చేత్తో ఫైల్స్ మామూలుగా నడుచుకుంటూ వెళ్ళిపోయాడు. వెనక సెక్యూరిటీ వచ్చారు ఎక్కడ గోవా ముఖ్య మంత్రి అని వారిని అడిగితే అదిగో ఫైల్స్ మోసుకెళుతున్న వ్యక్తే మా ముఖ్యమంత్రి అని చెప్పరాట సెక్యూరిటీ.

తీరా లోపలికెళ్లాక ఆ స్టార్ హోటెల్ గేట్ వద్ద ఉన్న వ్యక్తి ఎవరు మీరు లోపలికి వెళుతున్నారు అని ఆపేశారట వెనక నుండి సెక్యూరిటీ వచ్చి మా ముఖ్య మంత్రి అని చెబితే అవాక్కయ్యాడట.

అత్యంత పేద కుటుంబం నుండి వచ్చి IIT పట్టా పొందిన పారికర్.

మన భరత మాతకు ఇటువంటి నాయకులు కావాలి. కోట్లకు కోట్లు దోచుకొనే వారు, హంతకులో, కులనాయకులో కాదు.

# శోభకృత్ నామ సంవత్సరంలో రాశి ఫలం

### మేషం
అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఆదాయం 5 వ్యయం 5
రాజపూజ్యం 3 అవమానం 1

ఈ రాశివారికి ఆదాయ వ్యయాలు సమంగా ఉన్నాయి. మంచి పనులకై ధనాన్ని వెచ్చిస్తారు. పెట్టుబడులు లాభాన్నిస్తాయి. వృత్తి ఉద్యోగ వ్యాపారాల్లో విశేషమైన పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. అదృష్టయోగం 50శాతం బాగుంది. ఏకాదశంలో శని విశేషమైన శుభాన్నిస్తున్నాడు. విద్యార్థులు శ్రమించాల్సి ఉంటుంది. ఉద్యోగంలో కోరుకున్న స్థాయికి చేరుకుంటారు. వ్యాపారరీత్యా మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. మొహమాటం వల్ల రుణసమస్యలు రాకుండా చూసుకోవాలి. విదేశ ప్రయాణ ప్రయత్నాలు సఫలమవుతాయి. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. కుటుంబసభ్యుల సహకారం లభిస్తుంది. ఏప్రిల్ 22 నుంచి గురువు జన్మరాశిలో సంచరిస్తున్నందున ఇబ్బందికర పరిస్థితులుంటాయి. రోజూ గురుశ్లోకం చదువుకోవాలి. శని ఏకాదశంలో సంపూర్ణ విజయాన్ని ప్రసాదిస్తున్నందువల్ల అదృష్టవంతులు అవుతారు. భూ గృహ యోగాలుంటాయి. రాహువు అక్టోబరు 31 వరకు జన్మరాశిలో, నవంబరు నుంచి ద్వాదశంలో ఇబ్బంది కలిగిస్తాడు. అభిప్రాయభేదాలు రాకుండా జాగ్రత్తపడాలి. రాహుశ్లోకం చదువుకోవాలి. కేతువు వల్ల అక్టోబరు 31 వరకు సప్తమంలో శ్రమ ఉంటుంది. కేతుశ్లోకం చదువుకోవాలి. నవంబరు నుంచి కేతువు షష్ఠస్థానంలో ఉండటం వల్ల శీఘ్ర కార్యసిద్ధి లభిస్తుంది. దైవబలం ప్రశాంతతనిస్తుంది.

### వృషభం
కృత్తిక 2,3,4 పాదాలు; రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ఆదాయం 14. వ్యయం 11. రాజపూజ్యం 6, అవమానం 1

విశేషమైన ఆదాయం ఉంది. పెట్టుబడి ప్రయత్నాలు సఫలమవుతాయి. అదృష్టయోగం 75శాతం బాగుంది. చేపట్టే పనుల్లో విజయం లభిస్తుంది. విద్యార్థులకు విశేషమైన విద్యాయోగం, ఉద్యోగులకు అధికార లాభం ఉంటాయి. వ్యాపారం బ్రహ్మాండంగా ఉంటుంది. విదేశాల్లో అవకాశాలు పెరుగుతాయి. భూగృహవాహన యోగాలున్నాయి. విఘ్నాలు తొలగుతాయి. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. ఏప్రిల్ 22 తర్వాత ద్వాదశంలో గురుసంచారం వల్ల ఆర్థికనష్టాలు రాకుండా గురుశ్లోకం చదువుకోవాలి. శని దశమంలో ఉద్యోగపరమైన ఆటంకాలు కలిగించే అవకాశం ఉంది. రాహువు ద్వాదశంలో శ్రమ కలిగించినా నవంబరు నుంచి శుభయోగాలుంటాయి. కేతువు అక్టోబరు వరకు అనుకూల ఫలితాలనిస్తారు. నవంబరు తర్వాత సమస్యలు రాకుండా కేతు శ్లోకం చదువుకోవాలి.

### మిథునం
మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

ఆదాయం 2 వ్యయం 11 రాజపూజ్యం 2 అవమానం 4

ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి. కష్టపడి పనిచేయాలి. అదృష్టయోగం 50శాతం బాగుంది. విద్యార్థులు రాణిస్తారు. ఉద్యోగంలో అధికార యోగం ఉంది. వ్యాపారంలో ఎదుగుతారు. గృహ భూవాహన యోగాలు సిద్ధిస్తాయి. విదేశాల్లో అవకాశాలు లభిస్తాయి. ఇంట్లో శుభాలు జరుగుతాయి. ఏప్రిల్ 22వరకు మిశ్రమ ఫలితాలుంటాయి. గురుశ్లోకం చదువుకోవాలి. ఏప్రిల్ 23 నుంచి అదృష్ట యోగం ఉంటుంది. శని భాగ్యస్థానంలో ఉండటం వల్ల శ్రమ ఎక్కువైనా శుభఫలితాలు ఉంటాయి. లోతుగా ఆలోచించవద్దు. రాహువు అక్టోబరు 31వరకు ఏకాదశ స్థానంలో సంపూర్ణ శుభయోగాన్నిస్తున్నాడు. నవంబరు 1 నుంచి రాహువు దశమంలో కార్యసిద్ధి కలిగిస్తాడు. గుర్తింపు లభిస్తుంది. కేతు సంచారంవల్ల మానసిక సమస్యలు రాకుండా కేతు శ్లోకం చదువుకోవాలి.

### కర్కాటకం
పునర్వసు 4వ పాదం; పుష్యమి, ఆశ్లేష

ఆదాయం 11, వ్యయం 8. రాజపూజ్యం 5, అవమానం 4

బ్రహ్మాండమైన ఆర్థికస్థితి గోచరిస్తోంది. అదృష్టయోగం 75శాతం బాగుంది. అద్భుతమైన కార్యసిద్ధి లభిస్తుంది. విద్యార్థులు రాణిస్తారు. ఉద్యోగంలో శ్రేష్ఠమైన ఫలితాలున్నాయి. వ్యాపారం బాగుంటుంది. పెట్టుబడులు వృద్ధిచెందుతాయి. అష్టమ శనిదోషం వల్ల తెలియని అనారోగ్యాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఏప్రిల్ 22వరకు భాగ్య బృహస్పతి శుభ ఫలితాలను ప్రసాదిస్తాడు. 23 నుంచి గురువు దశమంలో శ్రమతో కూడిన ఫలితాలనిస్తాడు. శని అష్టమంలో ఉన్నందున మానసిక ఒత్తిడి ఉంటుంది. శనిశ్లోకం చదువుకోవాలి. రాహువు అక్టోబరు 31వరకు దశమంలో కార్యసిద్ధినిస్తున్నాడు. నవంబరు నుంచి విఘ్నాలు కలిగించే అవకాశం ఉంది. అక్టోబరువరకు మిశ్రమంగా ఉన్న కేతువు నవంబరు నుంచి దివ్యమైన శుభఫలితాలను అందిస్తాడు.

### సింహం
మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

ఆదాయం 14ఎ వ్యయం 2. రాజపూజ్యం 1. అవమానం 7

అద్భుతమైన ధనయోగం సూచితం. అదృష్టయోగం 50శాతం ఉంది. ఏప్రిల్ 22 తర్వాత గురుబలంవల్ల విద్యార్థులు ఉన్నతశ్రేణిలో ఉత్తీర్ణులవుతారు. ఉద్యోగంలో కష్టానికి తగిన ఫలితముంది. వ్యాపారంలో పెట్టుబడులు పెరుగుతాయి. ఆస్తిని వృద్ధిచేస్తారు. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. గురువు సంచారం వల్ల ఏప్రిల్22 వరకు శ్రమ ఉంటుంది. 23 నుంచి అదృష్టయోగం. శని సప్తమ రాశిలో ఉన్నందువల్ల భాగస్వామితో గొడవలు ఏర్పడతాయి. సర్దుకుపోవాలి. రాహువు అష్టమం, నవమల్లో ఉండటంవల్ల ఈ ఏడాదంతా యోగించడం లేదు. వివాదాలకు దూరంగా ఉండాలి. కేతువు అక్టోబరు 31 వరకు మూడోరాశిలో సంచరించడం వల్ల శుభఫలితం ఉంటుంది. ఆ తర్వాత రెండో రాశిలో విఘ్నాలుంటాయి కనుక కేతు శ్లోకం చదువుకోవాలి.

### కన్య
ఉత్తర 2, 3, 4 పాదాలు; హస్త, చిత్త 1, 2 పాదాలు

ఆదాయం 2 వ్యయం 11
రాజపూజ్యం 4 అవమానం 7

ఖర్చు విషయంలో జాగ్రత్తపడాలి. సౌమ్యంగా సంభాషించాలి. అదృష్టయోగం 50శాతం బాగుంది. ఏప్రిల్ 22వరకు గురుబలం వల్ల ఎదురుచూస్తున్న పనుల్లో మంచి జరుగుతుంది. విద్యాపరంగా శుభఫలితాలున్నాయి. ఉద్యోగంలో పూర్వార్థం బాగుంటుంది. తర్వాత గురుబలం లేనందున ఏకాగ్రతతో పనిచేయాలి. పనులు వాయిదా వేయవద్దు. వ్యాపారం బ్రహ్మాండంగా ఉంటుంది. ఇంట్లో శుభాలు జరుగుతాయి. గురువు సప్తమంలో ఉన్నంతకాలం శుభయోగాలుంటాయి. ఏప్రిల్ 23 నుంచి అష్టమ సంచారం వల్ల ఆటంకాలు ఎదురవుతాయి. గురుశ్లోకం చదువుకోవాలి. శని సంవత్సరమంతా షష్ఠ స్థానంలో ఉన్నందువల్ల గొప్ప అదృష్టం కలుగుతుంది. రాహువు అష్టమస్థానంలో అక్టోబరు 31వరకు తర్వాత సప్తమ స్థానంలోనూ ఆటంకాలు కలిగిస్తాడు. రాహుశ్లోకం చదువుకోవాలి. కేతువు ద్వితీయంలో అక్టోబరు 31 వరకు, ఆ తర్వాత జన్మకేతువు నిరాశ, వైరాగ్యం వంటి ఇబ్బందికరమైన ఫలితాలతో ఉత్సాహాన్ని తగ్గించే అవకాశం ఉంది.

### తుల
చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు

ఆదాయం 14, వ్యయం 11. రాజపూజ్యం 7, అవమానం 7

ధర్మమార్గంలో ఆర్థికవృద్ధి సూచితం. స్థిరాస్తులకై ధనాన్ని వెచ్చిస్తారు. అదృష్టయోగం 50శాతం బాగుంది. విద్యలో రాణిస్తారు. ఉద్యోగపరంగా శ్రేష్ఠమైన ఫలితాలున్నాయి. వ్యాపారంలో లాభాలను సొంతం చేసుకుంటారు. నూతన ప్రయత్నాలు సఫలమవుతాయి. విదేశ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.ఇంట్లో మంచి జరుగుతుంది. ఏప్రిల్ 23నుంచి గురువు వల్ల అదృష్టం లభిస్తుంది. కీర్తి ప్రతిష్ఠలు ఉంటాయి. శని పంచమంలో ఉన్నందువల్ల ఆలోచనల్లో స్పష్టత లోపించకుండా శని శ్లోకం చదువుకోవాలి. రాహువు అక్టోబరు 31వరకు సప్తమంలో ఇబ్బంది కలిగించవచ్చు. నవంబరు నుంచి శుభయోగం ఉంది. కేతువు జన్మరాశిలో అక్టోబరు 31 వరకు ఉండి ఆ తర్వాత ద్వాదశంలో ఉండడంతో ఉత్సాహం తగ్గే అవకాశం ఉంది. కేతుశ్లోకం చదువుకోవాలి.

### వృశ్చికం
విశాఖ 4వ పాదం; అనూరాధ, జ్యేష్ఠ

ఆదాయం 5, వ్యయం 5, రాజపూజ్యం 3, అవమానం 3

విశేషమైన కృషిచేయాలి. అదృష్టయోగం 75శాతం బాగుంది.సంకల్పం సిద్ధిస్తుంది. కాలం సహకరిస్తుంది. ఏప్రిల్ 22వరకు విద్యార్థులు అద్భుతంగా రాణిస్తారు. ఉద్యోగంలో పూర్వార్థంలో అనుకున్న ఫలితాలు వస్తాయి. వ్యాపారంలో అధిక లాభాలు ఉంటాయి. మొహమాటం వల్ల ఖర్చులు పెరుగుతాయి. ఆరోగ్యం బాగుంటుంది. ఇంట్లో శాంతి లభిస్తుంది. కుటుంబసభ్యుల మధ్య సఖ్యత పెరుగుతుంది. ఏప్రిల్ 22 వరకు గురువు పంచమంలో ఉత్తమ ఫలితాలనిస్తాడు. 23 తర్వాత ఇబ్బందులను అధిగమించడానికి గురుశ్లోకం చదువుకోవాలి. అర్ధాష్టమ శనిదోషముంది. శనిశ్లోకం చదువుకోవాలి. రాహువు పూర్వార్థంలో ఆరవరాశిలో శుభఫలితాలుంటాయి. తర్వాత పంచమంలో ఆలోచనల్లో స్పష్టత ఉండదు. నవంబరు నుంచి లాభకేతువు విశేషమైన శుభ ఫలితాలనిస్తాడు.

### ధనుస్సు
మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఆదాయం 8, వ్యయం 11
రాజపూజ్యం 6, అవమానం 3

ఆదాయానికి మించిన ఖర్చులు ఉంటాయి. మీ ప్రతిభను గుర్తించి ఆదరించేవారు పెరుగుతారు. అదృష్టయోగం 75 శాతం బాగుంది. అనుకున్నది సాధిస్తారు. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న ఫలితాలు ఇప్పుడు వస్తాయి. విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణిస్తారు. ఉద్యోగం బ్రహ్మాండంగా ఉంటుంది. అధికారయోగం సూచితం. పెద్దలను మెప్పిస్తారు. వ్యాపార లాభాలున్నాయి. విశేష ధన ధాన్య యోగాలు సూచితం. ఆర్థికాభివృద్ధి ఉంటుంది. విదేశ ప్రయాణ ప్రయత్నాలు సఫలమవుతాయి. ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది. గృహవాతావరణం ప్రశాంతతనిస్తుంది. సంకల్పసిద్ధి ఉంటుంది. గురువు చతుర్థంలో ఉన్నందువల్ల ఏప్రిల్ 22 వరకు మిశ్రమ ఫలితాలు, 23 నుంచి పంచమంలో బ్రహ్మాండమైన అదృష్టయోగాన్ని పొందవచ్చు. శని తృతీయంలో విశేషమైన కార్యసిద్ధిని ప్రసాదించడం వల్ల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారు. రాహువు అక్టోబరు 31 వరకు పంచమ స్థానంలో ఆ తర్వాత చతుర్ధ స్థానంలో ఇబ్బందికర ఫలితాలను కలిగిస్తాడు కాబట్టి రోజూ రాహుశ్లోకం చదువుకుంటే విఘ్నాలు తొలగుతాయి. కేతువు అక్టోబరు 31 వరకు ఏకాదశంలో, నవంబరు నుంచి దశమంలో సంచరించడం వల్ల శుభఫలితాలుంటాయి. కేతువు వల్ల విశేష అదృష్ట యోగం లభిస్తుంది.

### మకరం
ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు; శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆదాయం 11 వ్యయం 5
రాజపూజ్యం 2, అవమానం 6

ధనయోగం సూచితం. స్థిరాస్తులు వృద్ధిచెందుతాయి. వివాదాలకు దూరంగా ఉండాలి. అదృష్టయోగం 50శాతం బాగుంది. పట్టుదలగా పనిచేస్తే గ్రహబలం సహకరిస్తుంది. విద్యార్థులకు మిశ్రమంగా ఉంటుంది. ప్రయత్నబలాన్ని బట్టి రాణిస్తారు. ఉద్యోగంలో సకాలంలో పనులు పూర్తిచేయాలి. వ్యాపారంలో మిశ్రమ ఫలితాలు గోచరిస్తున్నాయి. నూతన ప్రయత్నాలు చేయాలి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. కుటుంబంలో ప్రేమానురాగాలతో నడచుకోవాలి. ఏప్రిల్ 22 తర్వాత అర్ధాష్టమ బృహస్పతి యోగం ఇబ్బంది కలిగిస్తుంది. మనోబలంతో లక్ష్యాలను సాధించాలి. ఏలినాటి శని దోషం వల్ల తెలియని ఆటంకాలు ఏర్పడతాయి. శనిశ్లోకం చదువుకోవాలి. చతుర్థంలో అర్ధాష్టమ రాహువు అక్టోబరు 31 వరకు విఘ్నాలు కలిగిస్తాడు, రాహుశ్లోకం చదువుకోవాలి. నవంబరు నుంచి శుభఫలితాలు ఉంటాయి. కేతువు దశమంలో అక్టోబరు 31వరకు విజయాన్ని ప్రసాదిస్తాడు. తర్వాత శ్రమ పెరుగుతుంది, కేతు శ్లోకం చదువుకోవాలి.

### కుంభం
ధనిష్ఠ 3, 4 పాదాలు; శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు

ఆదాయం 11 వ్యయం 5 రాజపూజ్యం 5 అవమానం 6 అద్భుతమైన ధనలాభాలుంటాయి. స్థిర చరాస్తులు వృద్ధిచెందుతాయి. అదృష్టయోగం 50శాతం బాగుంది. పనులు వాయిదా వేయకుండా లక్ష్యాన్ని చేరుకోవాలి. విద్యార్థులు శుభఫలితాలు పొందుతారు. ఉద్యోగంలో ఏప్రిల్ వరకు ఎదుగుదలకు అనుకూలం. ఇప్పుడు తీసుకునే నిర్ణయాలు బంగారు భవిష్యత్తును ప్రసాదిస్తాయి. వ్యాపారంలో పూర్వార్థంలో మంచి ఫలితాలున్నాయి. పెట్టుబడులు పెరుగుతాయి. ఇంట్లో శుభాలు జరుగుతాయి. గురువు ద్వితీయంలో బ్రహ్మాండమైన శుభఫలితాలనిస్తాడు. జన్మరాశిలో ఏలినాటి శని ప్రభావం చూపుతుంది. రాహువు తృతీయ స్థానంలో అక్టోబరు 31 వరకు కార్యసిద్ధినిస్తాడు. నవంబరు నుంచి ద్వితీయంలో ఉండటం వల్ల కుటుంబ కలహాలు, ఆర్థిక నష్టాలు చోటుచేసుకోవచ్చు. రాహుశ్లోకం చదువుకోవాలి.

### మీనం
పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ఆదాయం 8, వ్యయం 11, రాజపూజ్యం 1, అవమానం 2

భూగృహవాహనాది యోగాలను పొందే క్రమంలో రుణసమస్యలు తలెత్తకుండా చూసుకోవాలి. అదృష్టయోగం 25శాతమే బాగుంది. ప్రతి అడుగూ జాగ్రత్తగా వేయాలి. గురుబలం వల్ల విద్యార్థులు విజయం సాధిస్తారు. ఉద్యోగంలో ఏప్రిల్ నుంచి కలిసివస్తుంది. వ్యాపారంలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. విద్యా ఉద్యోగ అవకాశాలపరంగా విదేశ ప్రయాణ ప్రయత్నాలు సిద్ధిస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సమష్టి నిర్ణయాలతోనే ఇంట్లో శాంతి నెలకొంటుంది. ఏప్రిల్ 23 నుంచి ధనస్థానంలో గురువు ఉండి విశేషమైన కార్యసిద్ధినిస్తాడు. శని ద్వాదశస్థానంలో ఉన్నందున ఈ ఏడాది నుంచి ఏలినాటి శని మొదలవుతుంది. అక్టోబరు 31 వరకు ద్వితీయంలో, తర్వాత జన్మరాశిలో రాహువు శ్రమ కలిగిస్తాడు. కేతువు అష్టమ, సప్తమ స్థానాల్లో ఇబ్బందులు కలిగిస్తాడు.

## దేశంలో కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): దేశంలోని కుష్టు రోగులకు సహాయాన్ని అందించాల్సిన అవసరం పై మాట్లాడారు.

లెప్రసీ అనేది మైకోబాక్టీరియం లెప్రే అనే బాక్టీరియం వల్ల కలిగే దీర్ఘకాలిక, బాక్టీరియల్ ఇన్ఫెక్షన్. ఇది ప్రాథమికంగా అంత్య భాగాల నరాలు, చర్మం, ముక్కు యొక్క లైనింగ్ మరియు ఎగువ శ్వాసకోశంపై ప్రభావం చూపుతుందన్నారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం, 2005లో భారతదేశం "లెప్రసీ ఎలిమినేట్"గా ప్రకటించబడినప్పటికీ, ప్రపంచంలోని కొత్త కుష్టు వ్యాధిగ్రస్తులలో దేశంలోనే ఇప్పటికీ 52% మంది ఉన్నారన్నారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో భారతదేశంలో లెప్రసీ ప్రోగ్రామ్‌లో గతంలో సాధించిన లాభాలు తారుమారయ్యాయనీ, ఎందుకంటే కేసు గుర్తింపు గణనీయంగా పడిపోయిందన్నారు.

ఢిల్లీ, గుజరాత్, మహారాష్ట్ర, అరుణాచల్ ప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, దాద్రా నగర్ హవేలీ మరియు డామన్ డయ్యూ వంటి రాష్ట్రాలు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ జిల్లాలను కలిగి ఉన్నాయన్నారు. భారతదేశాన్ని లెప్రసీ ఎలిమినేట్ దేశంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని తెలియజేశారు.

## ఘనంగా నూకాంబిక అంబలం పూజ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రముఖ పుణ్యక్షేత్రం అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవంలో భాగంగా శ్రీ నూకంబిక అమ్మవారి మాలధారల సేవ సంఘం వ్యవస్థాపకులు పాలిమేర శ్రీను ఆధ్వర్యంలో సోమవారం జాతర సందర్భంగా శ్రీ నూకంబిక అమ్మవారి భారీ అంబలం పూజ ఘనంగా జరిగింది. ఆలయ ప్రాంగణమంతా అమ్మవారిని కొలుస్తూ ఆలపించిన భక్తి గీతాలు తో మారుమో గింది. ఈ కార్యక్రమంలో, మళ్ల గణేష్ సూరిశెట్టి శ్రీను కొలపర్తి శ్రీను సూరిశెట్టి హృదయ్ అక్షయ్ రాజు పవన్ కృపాసాగర్ కొండ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర లో పాల్గొన్న మాజీ మంత్రులు గంటా బండారు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజా సమస్యలను తెలుసుకోవటానికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈరోజు సత్య సాయి జిల్లా కదిరి కి చేరుకున్న నేపథ్యంలో మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణమూర్తి పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు బొంపా కృష్ణ తదితరులు పాల్గొని లోకేష్ కి పుష్పగుచ్ఛం ఇచ్చి సంఘీభావం తెలిపారు

## యువగళం పాదయాత్ర లో పాల్గొన్న మాజీ మంత్రులు గంటా బండారు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సింహాచలం అడవివరం గ్రామం పరిధిలోని చాకిరేవుకొండ జంగాల పాలెంలో కొలువైవున్న నూకాంబిక అమ్మవారికి జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, విజెఎఫ్ అధ్యక్షుడు, సింహాచలం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్లశ్రీనుబాబు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం అమ్మవారిని దర్శించుకొని పట్టువస్త్రాలు, పసుపు కుంకుమలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, అమ్మవారు ఎస్సీ కాలనీలో కొలువైవుండి గ్రామాన్ని ఎల్లవేళలా కాపాడుతున్నారని అన్నారు. పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు..స్థానిక యువత పాల్గొన్నారు.


రేఖా నెం. 18/23 తే. 21-03-2023 ది.

### గ్రామ పంచాయితీ కార్యాలయం, గంభీరం.

### టెండరు నోటీసు

విశాఖ జిల్లా ఆనందపురం మండలం గంభీరం గ్రామ పంచాయితీకి 2023-24 సంవత్సరమునకు పంచాయితీ ఏరియాలో ప్రజారోగ్య శానిటేషన్ పనులకు కాంట్రాక్టు పద్ధతిపై మనుష్యులు సప్లయికి వాటరు సప్లయి నిర్వహణ, వీధి దీపములు నిర్వహణకు యితర వగైరా పనులకు మనుష్యులు సప్లయి చేయుటకున్నూ ప్రజారోగ్య సామాన్లు సప్లయికి వాటరు సప్లయి సామానుకు, ఎలక్ట్రికల్ సామాన్లు సప్లయికి తే. 29-03-2023 ఉదయం 11.30 గంటలకు సీల్డు టెండర్లు ఈ దిగువ సంతకం దారునిచే కోరబడుచున్నవి. సదరు టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 1.00 గంటకు సదరు టెండర్లు టెండరుదార్ల సమక్షమున, ఈ దిగువ సంతకం దారు వానిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు తెరువబడును. టెండరుదాఖలు చేయు వారు ముందుగా కార్యాలయంనకు వచ్చి వివరములు తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

| క్ర సం | సప్లయి వివరములు | చెల్లించవలసిన ధరావత్తు | సప్లయి కాలము | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1. | పంచాయితీ ఏరియాలో పారిశుద్ధ్యపు పనులు నిర్వహణకు 2023-2024 సంవత్సరమునకు కాంట్రాక్టు పద్ధతిపై మనుష్యులు సప్లయికి. | రూ. 500/- | ఒక సంవత్సర కాలము సప్లయి.3 | |
| 2. | పంచాయితీ ఏరియాలో వాటరు సప్లయి నిర్వహణకు 2023-2024 సంవత్సరమునకు కాంట్రాక్టు పద్ధతిపై మనుష్యులు సప్లయికి. | రూ. 200/- | -డిటో- | |
| 3. | పంచాయితీ ఏరియాలో వీధి దీపముల నిర్వహణకు 2023-2024 సంవత్సరమునకు కాంట్రాక్టు పద్ధతిపై మనుష్యులు సప్లయికి. | రూ. 200/- | -డిటో- | |
| 4. | పంచాయితీ ట్రాక్టరుకు (డ్రైవర్) 2023-2024 సంవత్సరమునకు కాంట్రాక్టు పద్ధతిపై మనుష్యులు సప్లయికి.. | రూ. 200/- | -డిటో- | |
| 5. | ప్రజారోగ్య మందులు సప్లయికి 2023-2024 సంవత్సరమునకు సప్లయి చేయుటకు. | రూ. 500/- | -డిటో- | |
| 6. | వాటరు సప్లయి సామాన్లు 2023-2024 సంవత్సరమునకు సప్లయి చేయుటకు. | రూ. 300/- | -డిటో- | |
| 7. | 2023-2024 సంవత్సరమునకు ఎలక్ట్రికల్ సామాన్లు సప్లయి చేయుటకు. | రూ. 500/- | -డిటో- | |
| 8. | 2023-2024 సంవత్సరమునకు స్టేషనరీ సామాన్లు సప్లయి చేయుటకు. | రూ. 100/- | -డిటో- | |

గమనిక : ఐటమ్ నెంబర్లు 5,6,7, కొరకు విడివిడిగా రేట్లు కోట్ చేయవలెను. షెడ్యూల్- II లో తెలిపిన సామాన్లకు మాత్రమే టెండరు దాఖలు చేయవలెను.

కె.చలపతిరావు
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, గంభీరం



### ఈస్ట్ కోస్ట్ రైల్వే

టెండరు నెం. SANDT_FOB-MPM-DVD

పని పేరు: (1) వాల్తేరు డివిజన్ మెయిన్ లైనుపైన మర్రిపాలెం ప్యాసింజర్ హాల్ట్ (3 లైన్లు) వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటునకు సంబంధించి S&T పోర్షన్ పని (2) వాల్తేరు డివిజన్ మెయిన్ లైనుపైన కోరుకొండ-అలమండ మధ్యన కి.మీ. నెం. 831/0-4 వద్ద వంతెన నెం. 1554 అప్, 1554 డౌన్ మరియు 1554 మిడిల్ 03 నెంబర్లు వంతెనలకు స్తంభాల జాకెటింగ్ మరియు ఆనకట్టలు (1554 మిడిల్ లైను) మరియు ఇతర సంరక్షణ పనులకు సంబంధించి S&T పోర్షన్ పని. (3) దువ్వాడ మరియు సింహాచలం స్టేషన్లు వద్ద కనీసం ఒక ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద మెట్లు స్థానంలో ర్యాంప్‌తో రీప్లేస్‌మెంట్ చేయుట.

ప్రకటిత విలువ: ₹ 19,42,151.65, బయానా: ₹ 38,900/-, పని పూర్తి చేయు కాలం: 06 నెలలు.

బిడ్డింగ్ ప్రారంభ తేదీ: 23.03.2023.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 06.04.2023న 1500 గంటలకు

ఈ టెండరునకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించరు మరియు ఏవైన అట్టి మాన్యువల్ ఆఫర్ అందినచో తిరస్కరిస్తారు.

ఇ-టెండరు డాక్యుమెంట్లుతోపాటుపూర్తి వివరాలు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీరు, వాల్తేరు

PR-1096/N/22-23


## నగర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన నగర మేయర్, జివిఎంసి కమిషనర్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ శోభకృత్ నామ సంవత్సరంలో నగర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు, ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిరువురూ మాట్లాడుతూ శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ప్రజలకు మంచి చేయాలని కోరుకున్నట్లు తెలిపారు. ఉగాది అనగా నక్షత్ర గమనం అని, చైత్ర శుద్ధ పాడ్యమినాడు ఉగాది వస్తుందని, నూతన సంవత్సరంగా రాశిఫలాలు, గ్రహస్థితులు తెలుసుకోవడం అని, అంతేకాకుండా విధాత జగత్ ను సృష్టించాడని తెలిపారు. మంచి చెడు తెలిపే ఉగాది పచ్చడి తెలుగింట ప్రతి ఒక్కరూ తింటారని పేర్కొన్నారు. అలాగే శ్రీ శోభకృత్ నామ సంవత్సరలో విశాఖ మరింత నగరాభివృద్ధి జరగాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.

## ఉగాది సంబరాల్లో విశాఖ వెబ్ జర్నలిస్టుల అసోసియేషన్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద విశాఖ వెబ్ జర్నలిస్టుల అసోసియేషన్ సభ్యులు ఉగాది సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్. రామకృష్ణ మాట్లాడుతూ.. తమ అసోసియేషన్ తరుపున ఎన్నో పర్వదినాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. సేవా కార్యక్రమాల్లోనూ తమ అసోసియేషన్ సభ్యులు యెనలేని సహాయ సహకారాలు అందిస్తున్నారని కొనియాడారు. తమ సంస్థ కు అన్నివేళలా పూర్తి సహాయ సహకారాలు అందిస్తోన్న విజేఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబుకు, శ్రీమణి ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ ఎస్.కే. రత్నం కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అంతరం సభ్యులకు ప్రెసిడెంట్ రామకృష్ణ మిఠాయిలు అందజేశారు. తెలుగు నూతన సంవత్సరం అందరికీ మంచిని పంచాలని సభ్యులు ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పోషకాల సమ్మిళితమే రాగి జావ : ఎంపీపీ గొర్లి సూరిబాబు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పూర్వీకులు ఎంతో ఆరోగ్యంగా ఉండడానికి అనేక పోషకాలు ఉన్న రాగి జావని అనకాపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు అన్నారు. జగనన్న గోరుముద్దులో భాగంగా మరో పౌష్టికాహారమైన రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం అనకాపల్లి మండలం సీతానగరం మరియు అక్కిరెడ్డిపాలెం తారకరామ కాలనీ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన పూర్వీకులు ఆరోగ్యంగా ఉండడానికి ప్రధానమైన రహస్యం రాగిజావేనని చెప్పారు. ఈరోజు ఎముకలు బలహీన పడిపోతున్నాయన్న రక్తహీనత సమస్య ఉందన్నా కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నా..వారంతా కూడా పౌష్టికాహార లోపం కారణంగానే ఆ సమస్యను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పూర్వీకులకు రాని అనారోగ్య సమస్యలు మనం ఎదుర్కోవడానికి కారణం పాశ్చాత్య సంస్కృతి ప్రభావంగా ఏర్పడ్డ ఆహార అలవాట్లేనని ఆయన పేర్కొన్నారు. భారత దేశ సాంప్రదాయం పద్ధతుల ప్రకారం మన ఆహారపు అలవాట్లు కొనసాగించి ఉంటే ప్రజలంతా ఆరోగ్యంగా ఉండే వారిని అన్నారు. అందుకే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పౌష్టికాహార విలువలతో కూడినటువంటి రాగిజావ ను విద్యార్థి దశ నుంచే అందజేస్తే అనారోగ్య సమస్యలను తరిమికొట్టే అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ఏ విద్యార్థి పౌష్టికాహార లోపంతో బాధపడిన సందర్భాలు భవిష్యత్తులో ఎదురు కాకూడదనే ఉద్దేశంతోనే ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు.

కార్పొరేట్ బడులకు దీటుగా సర్కార్ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులని తీర్చిదిద్దు తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల జరిగిన బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రజలందరికీ తెలియజేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తనకు రెండేళ్ల అవకాశం ఇస్తే ప్రభుత్వ బడుల రూపురేఖలు పూర్తిగా మార్చివేస్తామని కార్పొరేట్ పాఠశాలలకు తలదన్నేలా అత్యుత్తమ విద్యా విలువలు పెంపొందించేలా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే బాధ్యతను తాను తీసుకుంటున్నానని ముఖ్యమంత్రి చెప్పడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ దివాకర్ ,ఎంపిడిఓ కే ధర్మారావు, సర్పంచ్ వైస్ ఎంపీపీ అయితే ఆనందరాము ,రాపేటి నాగేశ్వరరావు, సుంకర చంటి, ఎంపీటీసీ రాపేటి వెంకటేష్, జంపన శివాజీ వర్మ ఆంధ్ర ప్రదేశ్ క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, పాలమరశెట్టి నరసింగరావు సచివాలయ కన్వీనర్, నార పిన్ని ప్రసాద్, స్కూల్ చైర్మన్ లు , ఉపాధ్యాయులు, వైయస్సార్సీపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం రాగిజావ కార్యక్రమం ప్రారంభించిన సర్పంచ్ సుజాత ముత్యాలు



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల దిబ్బపాలెం,మరియు ముత్యాలమ్మపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జగనన్న గోరు ముద్ద కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహార రాగి జావ కార్యక్రమాన్ని మంగళవారం సర్పంచ్ సుజాత ముత్యాలు ప్రారంభించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పూర్వీకులు ఆరోగ్యంగా ఉండడానికి ప్రధానమైన రహస్యం రాగిజావేనని, ఈరోజు ఎముకలు బలహీన పడిపోతున్నాయన్న రక్తహీనత సమస్య ఉందన్నా కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నా వారంతా కూడా పౌష్టికాహార లోపం కారణంగానే ఆ సమస్యను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. భారత దేశ సాంప్రదాయం పద్ధతుల ప్రకారం మన ఆహారపు అలవాట్లు కొనసాగించి ఉంటే ప్రజలంతా ఆరోగ్యంగా ఉండే వారని అన్నారు. అందుకే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పౌష్టికాహార విలువలతో కూడినటువంటి రాగిజావను విద్యార్థి దశ నుంచే అందిస్తేనే, అనారోగ్య సమస్యలను తరిమికొట్టే అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి పౌష్టికాహార లోపంతో బాధపడిన సందర్భాలు భవిష్యత్తులో ఎదురు కాకూడదనే ఉద్దేశంతోనే ఈ గొప్ప కార్యక్రమాన్ని సీఎం శ్రీకారం చుట్టారని అన్నారు,.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ చాంబర్ ఉపాధ్యక్షుడు చింతకాయల ముత్యాలు,జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ఎస్.మూర్తి , పంచాయతీ సెక్రటరీ సోమునాయుడు,బండారు కృష్ణమూర్తి,సచివాలయం సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్ చింతకాయల ముత్యాల రాణి, కొవిరి తాతరావు,చింతకాయల చిన్నారావు,తదితర నాయుకులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్త అమావాస్య పూజలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరంలో కొత్త అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు మంగళవారం ఘనంగా హిందువులు సంప్రదాయ పండుగ జరుపుకునే ఉగాది పర్వదినానికి ముందు వచ్చే కొత్త అమావాస్య సందర్భంగా నగరంలోని పలు నూకాంబికా దేవాలయాలని భక్తులతోరద్దీగా మారాయి. దీనిలో భాగంగానే సింహాచలం, అడవి వరం గ్రామం పరిధిలోని

చాకిరేవుకొండ జంగాల పాలెంలో కొలువున్న నూకాంబిక అమ్మవారికి,ఎస్సీ కాలనీ లో కొలువున్న

నూకాంబిక అమ్మవారికి , డైరీ

ఫారం వద్ద అమ్మవారికి సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించారు.. పసుపు, కుంకమలతో అమ్మవారి కి పూజలు జరిపి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీలు శ్రీను బాబు దంపతులను సత్కరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నే శ్రీనుబాబు మాట్లాడుతూ కొత్త సంవత్సరం పర్వదిన సందర్భంగా ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, కొత్త ఏడాది ఉగాది నుంచి అందరికీ అన్ని విషయాల్లో మంచి జరగాలని శ్రీను బాబు ఆకాంక్షించారు.

## జల వనరుల సంరక్షణ అందరి బాధ్యత




కాకినాడ, (విశాఖ సమాచారమ్): మనిషి మనుగడకు ముఖ్యమైన జల వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అన్నారు. మార్చి 22న ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని నాబార్డ్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ విధానగౌతమి సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ ఇలక్కియ మాట్లాడుతూ జల వనరుల సంరక్షణ, పారిశుద్ధ్యం, పరిశుభ్రత తదితర అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని ఆ దిశగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. వీటిని సామాజిక బాధ్యతగా పాటించడం ద్వారా ఆరోగ్యకర వాతావరణాన్ని సృష్టించవచ్చని పేర్కొన్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ-డెల్టా పరిశోధన శాఖ డైరెక్టర్ డా. సత్యాజీరావు.. వాతావరణ మార్పులతో గోదావరి డెల్టా భూగర్భ జలవనరుల్లో పెరుగుతున్న లవణీయత, ఇతర అంశాలను వివరించారు. నాబార్డు డీడీఎం డాక్టర్ వైఎస్ నాయుడు.. వ్యవసాయం, అనుబంధ రంగాలపై వాతావరణ మార్పుల ప్రభావం, అదే విధంగా ఈ మార్పుల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు నాబార్డు చేపడుతున్న వివిధ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో భాగంగా జల వనరులపై వాతావరణ మార్పుల ప్రభావంపై రూపొందించిన కాంపెండియంను జాయింట్ కలెక్టర్.. అతిథులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, భూగర్భ జలవనరులు, నీటిపారుదలశాఖ తదితర శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# 'స్కిల్' స్కామ్ లో చంద్రబాబు జైలుకు వెళ్లడం ఖాయం : అమర్నాథ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించే ముసుగులో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 371 కోట్ల రూపాయలకు కుంభకోణానికి పాల్పడ్డారని, ఇది దేశంలోనే అతిపెద్ద కుంభకోణం అని ఈ కేసులో చంద్రబాబు, లోకేష్ జైలుకు వెళ్లడం ఖాయమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్థానిక సర్క్యూట్ హౌస్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతకు నైపుణ్యాభివృద్ధిని కల్పిస్తామన్న సాకు చూపి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని చంద్రబాబు తన జేబులో వేసుకున్నాడని వ్యాఖ్యానించారు. రాష్ట్ర విభజనకు ముందు హైదరాబాదు, చుట్టుపక్కల ప్రాంతాలలో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటయ్యాయని, ఆయా పరిశ్రమలలో పనిచేసే యువతకు అవసరమైన నైపుణ్యాన్ని కల్పించనున్నామని అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు మాయ మాటలు చెప్పి సీమెన్స్ అనే సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు ప్రకటించారని అన్నారు. ఇందుకోసం 6 క్లస్టర్లని ఏర్పాటు చేస్తున్నట్లు, ఒక్కో క్లస్టర్ కు 560 కోట్ల రూపాయల చొప్పున సుమారు 3,300 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నామని చంద్రబాబు ప్రకటించారని అమర్నాథ్ చెప్పారు. ఇందులో 10 శాతం అంటే సుమారు 370 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తే మిగిలిన 90 శాతం మొత్తాన్ని సీమెన్స్ సంస్థ ఏర్పాటు చేస్తుందని చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో ప్రకటించి ఈ స్కామ్ ని ముందుకు తీసుకువెళ్లాలని మంత్రి అమర్నాథ్ ఆరోపించారు. అలాగే ఈ కుంభకోణంలో సింగపూర్ కు చెందిన స్కిల్లర్, ఇన్ వెబ్ సొల్యూషన్స్ వంటి ఆరు షెల్ కంపెనీలను చూపించి 371.25 కోట్ల రూపాయలను ఆయా కంపెనీలకు చంద్రబాబు నాయుడు అండ్ కో తరలించారని చెప్పారు. ఇందులో స్కిల్లర్ కంపెనీ పేర 185 కోట్ల రూపాయలు బదిలాయించారని ఆయన చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి డబ్బులు నేరుగా ఈ కంపెనీలకు చేర్పించిన చంద్రబాబు నాయుడు దీనికి సంబంధించిన కీలక పత్రాలను మాయం చేశారని మంత్రి అమర్నాథ్ వివరించారు. చంద్రబాబు నాయుడు అక్రమ మార్గంలో చేర్చిన ఈ మొత్తానికి సంబంధించిన లావాదేవీల వ్యవహారం చంద్రబాబు సృష్టించిన ఒక సెల్ కంపెనీ చేసిన మెసేజ్ ద్వారా వెలుగు చూసిందని, దీంతో తీగలాగితే దొంగ కదిలినట్లు చంద్రబాబు నాయుడు బాగోతం బట్టబయలు అయిందని ఆయన అన్నారు. ప్రభుత్వంలో ఉన్నాం కదా.. తమకేమీ జరగదని చంద్రబాబు నాయుడు భావించారని కానీ దర్యాప్తు సంస్థలు బాబు వ్యవహారాన్ని ఒకటి ఒకటిగా బయటికి తీస్తున్నాయని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ఈ కేసులో ఇప్పటికే 10 మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బాబు ప్రభుత్వంతో సీమెన్స్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుందా లేదా అన్న విషయమై దర్యాప్తు సంస్థలు ఆరా తీయగా, అటువంటి ఒప్పందం ఏమి తాము కుదిర్చుకోలేదని సీమెన్స్ యాజమాన్యం 2021 మార్చిలోనే లిఖితపూర్వకంగా తెలియజేసిందని మంత్రి అమర్నాథ్ వివరించారు. దీనికి సంబంధించి చంద్రబాబు ప్రభుత్వంతో సీమెన్స్ సంస్థలోని ఒక అధికారి ఈ ఒప్పంద పత్రాలపై సంతకం చేసినట్లు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రకటించిందని, తీరా ఆ వ్యక్తి సీమెన్స్ సంస్థకు రాజీనామా చేసి వెళ్లిపోయాడని, ఆ సంతకాలు కూడా ఫోర్జరీ అని తేలినట్లు మంత్రి అమర్నాథ్ చెప్పారు.

ఏలేరు నుంచి హైటెక్ సిటీ టు అమరావతి వరకు చంద్రబాబు నాయుడు అనేక కుంభకోణాలకు పాల్పడ్డారని, చివరకు స్టాంపు పేపర్ల కుంభకోణంలో కూడా చంద్రబాబు నాయుడు హస్తం ఉందని తేలిందని ఆయన అన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబు నాయుడు, ఆ పని చేయకుండా యువతను అడ్డం పెట్టుకుని కోట్ల రూపాయలు బుక్కాడని అమర్నాథ్ అన్నారు. యువతకు ఉన్న అవకాశాలను కాలరాయటమే కాకుండా, వారి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చాడని, దీన్ని రాష్ట్రంలోని ప్రజలు, ముఖ్యంగా యువకులు గమనించాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు.

కాగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత స్కిల్ డెవలప్మెంట్ లో యువతకు శిక్షణ ఇచ్చేందుకు 192 హబ్ లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇప్పటికే 90 వేల మందికి శిక్షణ ఇప్పించామని ఇందులో 72.5 శాతం మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కల్పించామని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. దీనిని 90% వరకు తీసుకువెళ్లడానికి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. త్వరలోనే రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అని చెప్పారు.

ఓటమిని సమీక్షిస్తాం

ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థుల ఓటమికి గల కారణాలను సమీక్షిస్తామని మంత్రి అమర్నాథ్ విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు. తమ ప్రభుత్వం ఈ సెక్టరును ఎందుకు మెప్పించలేక పోయిందన్న కారణాలపై కూడా చర్చిస్తామని చెప్పారు. భారత్, కెన్యా దేశాల మధ్య పలుసార్లు క్రికెట్ మ్యాచ్ లు జరిగాయి. వీటిలో తరచూ భారత్ జట్టు విజయం సాధించింది. ఎప్పుడో ఒకసారి కెన్యా చేతిలో భారత్ ఓడిపోతే భారత్ జట్టు బలమైనది కాదని చెప్పలేము. అలాగే వరుస విజయాలను తమ ఖాతాలో వేసుకుంటున్న వైసిపి, ఈ ఒక ఎన్నికలో ఓడినంత మాత్రాన బలహీన పడిందనుకోవటం అవివేకమని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు. 2024లో జరిగే సాధారణ ఎన్నికల్లో వైయస్ఆర్సీపీ విజయడంక మోగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## దేశంలో కొవిడ్ కొత్త వేరియంట్ XBB1.16

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలో కరోనా కొత్త వేరియంట్ ఇపుడు కలవరపాటుకి గురిచేస్తున్నది. ఇండియాలోకి SARSCOV2 (కొవిడ్)ను గుర్తించినట్టు కేంద్ర వైద్యఆరోగ్యశాఖ ప్రకటించింది. అయితే ఈ వేరియంట్ భారిన పడకుండా వుండేందుకు మాస్కు తప్పనిసరిగా ధరించాల్సి వుంటుందని సూచిస్తున్నారు. ఈ కొత్త వేరియంట్ %ఆదీదీ%1.16జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమని అంటున్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా జాగ్రత్తలు చెబుతున్నారు. జనాలు ఒకేదగ్గర గుమిగూడి ఉన్నప్పుడు కాస్త దూరం పాటించాలని, ఖచ్చితంగా చేతులకు శానిటైజర్ రాసుకోవడంతో పాటు వెంటిలేషన్ లేని చోట్ల ఖచ్చితంగా వెలుతురు, కిటికీలు ఏర్పాటు చేసుకోవాలని..మరీ ముఖ్యంగా పాఠశాలల్లో కిటికీలను తెరిచే ఉంచాలని జాగ్రత్త చెబుతున్నారు. ఇండోర్ క్లోజ్డ్ రూమ్లలో గుమికూడినప్పుడు మరింత జాగ్రత్త అవసరమనే విషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించాలని పేర్కొంటున్నారు.















VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488